# మీ వేదాంతశాస్త్రమును కట్టుట

నాలుగవ పాఠము

## వేదాంతశాస్త్రములోని అధికారము

Manuscript

thirdmill

Biblical Education. For the World. For Free.

© 2021 థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

సర్వహక్కులు ప్రచురణకర్తలవే. ఈ ప్రచురణలోని ఏ భాగమైనను ఏ రూపములోనైనను లేదా ఏ సాధనము ద్వారానైనను ప్రచురణకర్తలైన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్, ఐఎన్సి, 316 లైవ్ ఓక్స్ బిఎల్విడి, కాసిల్ బెర్రీ, ఫ్లోరిడా 32707, నుండి వ్రాతపూర్వకమైన అనుమతి పొందకుండా పునఃసమీక్షలో క్లుప్తంగా ఉల్లేఖింపబడుట, వ్యాఖ్యానించుట, లేదా పాండిత్యము సంపాదించు ఉద్దేశం కొరకు మినహా పునఃర్ముద్రింపకూడదు.

మరొక విధంగా సుచింపబడితే తప్ప ఇందులోని లేఖన ఉల్లేఖనములన్నియు తెలుగు OV వెర్షన్ నుండి తీసికొనబడినవి. కాపిరైట్ © ది బైబిల్ సొసైటీ అఫ్ ఇండియా.

## థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్

1997లో స్థాపించబడిన థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ఒక లాభాపేక్షలేని ఇవాంజెలికల్ క్రైస్తవ పరిచర్యగా లోకమునకు ఉచితముగా బైబిలు సంబంధమైన విద్యను అందించుటకు ప్రతిష్టింపబడింది.

**బైబిలు విద్య. లోకము కొరకు. ఉచితముగా.**

ప్రపంచవ్యాప్తముగా పరిచర్య కొరకు తగిన తర్ఫీదులేని కొన్ని వందల వేల మంది క్రైస్తవ నాయకులకు ఉచిత క్రైస్తవ విద్యను అందించుట మా లక్ష్యమైయున్నది. ఆంగ్లము, అరబిక్, మాండరిన్, రష్యన్, మరియు స్పానిష్ భాషలలో సాటిలేని మల్టీమీడియా సెమినారిని సిద్ధపరచి, విశ్వవ్యాప్తముగా పంచిపెట్టుట ద్వారా మేము ఈ లక్ష్యమును చేధించుచున్నాము. మా పరిచర్య భాగస్వాముల ద్వారా మా పాఠ్యాంశములు ఒక డజను కంటే ఎక్కువ భాషలలో ప్రస్తుతము అనువదించబడుచున్నాయి. ఈ పాఠ్యాంశములలో చిత్రములతో కూడిన వీడియోలు, ముద్రించబడిన ఉపదేశములు, మరియు ఇంటర్నెట్ వనరులు ఉన్నాయి. పాఠశాలలు, సమూహములు, మరియు వ్యక్తులు ఆన్లైన్ లో మరియు అధ్యయనము చేయు సమాజములలో ఉపయోగించుటకు అనుగుణంగా ఇవి రూపొందించబడినవి.

అనేక సంవత్సరాలుగా, అవార్డులు సంపాదించిన అత్యుత్తమమైన విషయములు మరియు నాణ్యతగల మల్టీమీడియా పాఠములను ఉత్పత్తి చేయుటకు తగుమాత్రపు ఖర్చుతో కూడిన పద్ధతిని మేము అభివృద్ధి చేశాము. మా రచయితలు మరియు సంపాదకులు వేదాంతవిద్యలో తర్ఫీదు పొందిన విద్యావేత్తలు, మా అనువాదకులు వేదాంత ప్రావీణ్యతకలిగి తాము అనువదించు భాషలలో మాతృభాషా నైపుణ్యత కలిగియున్నవారు, మరియు మా పాఠములు లోకవ్యాప్తముగా అనేక సెమినారీలలో బోధించు వందలమంది గౌరవనీయులైన అధ్యాపకులు మరియు కాపరుల యొక్క మెళకువలను కలిగియున్నాయి. ఇంతేగాక, మా గ్రాఫిక్ డిజైనర్లు, ఉదాహరణలను ఇచ్చువారు, మరియు ప్రొడ్యుసర్లు అద్భుతమైన పరికరములను మరియు టెక్నిక్లను ఉపయోగించి ఉన్నతమైన ప్రమాణములతో పనిచేస్తారు.

మా డిస్ట్రిబ్యూషన్ లక్ష్యములను చేధించుటకు, సంఘములతో, సెమినారీలతో, బైబిల్ కళాశాలలతో, మిషనరీలతో, క్రైస్తవ బ్రాడ్కాస్టర్లతో, శాటిలైట్ టెలివిజన్ వారితో, మరియు ఇతర సంస్థలతో థర్డ్ మిలీనియం వ్యూహాత్మక భాగస్వామ్యములను కలిగియున్నది. ఈ భాగస్వామ్యములు ఇప్పటికే లెక్కలేనన్ని వీడియో పాఠములను స్థానిక నయాకులు, కాపరులు, మరియు సెమినరీ విద్యార్థులకు పంచుటకు

కారణమైయ్యాయి. మా వెబ్సైటులు కూడా డిస్ట్రిబ్యూషన్ కు మాధ్యమాలుగా ఉండి, మా పాఠములతో పాటుగా సహాయకరముగా ఉండుటకు అదనపు వనరులను కూడా అందించుచున్నవి. ఉదాహరణకు, మీ సొంత అధ్యయన సమాజమును ఆరంభించుటను గూర్చిన వనరులు.

థర్డ్ మిలీనియం IRS 501(c)(3) కార్పోరేషన్ గా గుర్తింపుపొందినది. మేము సంఘములు, సంస్థలు, వ్యాపారములు, మరియు ప్రజలు వ్యక్తిగతంగా ఇచ్చు టాక్స్-మినహాయింపైన కానుకల మీద ఆధారపడి పనిచేస్తాము. మా పరిచర్యలను గూర్చి అదనపు సమాచారము కొరకు మరియు మీరు మాతో కలసి పరిచర్య చేయు మార్గములను తెలుసుకొనుటకు, ఈ వెబ్సైటును దర్శించండి http://thirdmill.org.

# విషయ సూచిక


ఉపోద్ఘాతము ........................................ 1

మధ్యకాలిక రోమస్ కాథలిక్ వాదము ........................................ 1

**లేఖనము యొక్క అధికారము** ........................................ **2**

ప్రేరణ ........................................ 2

అర్థము ........................................ 3

అస్పష్టత ........................................ 4

**సంఘము యొక్క అధికారము** ........................................ **5**

మునుపటి అధికారములు ........................................ 5

సమకాలీన మధ్యకాలిక అధికారములు ........................................ 6

ఆదిమ ప్రొటెస్టెంట్ వాదము ........................................ 7

**లేఖనము యొక్క అధికారము** ........................................ **7**

ప్రేరణ ........................................ 8

అర్థము ........................................ 9

స్పష్టత ........................................ 11

**సంఘము యొక్క అధికారము** ........................................ **12**

మునుపటి అధికారములు ........................................ 13

సమకాలీన ప్రొటెస్టెంట్ అధికారములు ........................................ 15

సమకాలీన ప్రొటెస్టెంట్ వాదము ........................................ 16

**లేఖనము యొక్క అధికారము** ........................................ **16**

ప్రేరణ ........................................ 17

అర్థము ........................................ 18

స్పష్టత ........................................ 20

**సంఘము యొక్క అధికారము** ........................................ **23**

మునుపటి అధికారములు ........................................ 23

సమకాలీన ప్రొటెస్టెంట్ అధికారములు ........................................ 24

ముగింపు ........................................ 26





వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

# మీ వేదాంతశాస్త్రమును కట్టుట

నాలుగవ పాఠము

వేదాంతశాస్త్రములోని అధికారము

## ఉపోద్ఘాతము

ఒక అధికారమును కనుగొనుట మరియు అనుసరించుటలో మన జీవితములోని ఎంత సమయము గడుపుతామో మీరెప్పుడైనా గుర్తించారా? ఆధునిక యుగములో ఇది వింతగా అనిపిస్తుంది అని నాకు తెలుసు, కాని ఇది నిజము. మన కార్లు పాడైపోయినప్పుడు, వాటిని బాగుచేయువారి కొరకు వెదకుతాము. మనము రోగగ్రస్తులమైనప్పుడు, వైద్య నిపుణుల కొరకు అన్వేషిస్తాము. ఇంచుమించు జీవితము యొక్క ప్రతి కోణములో, మనము జ్ఞానవంతులమైనట్లయితే, అధికారులను కనుగొను వారి మాటలు జాగ్రత్తగా విని, ఎంతో కొంత వరకు వారిని అనుసరించాలని ఆశిస్తాము.

ఇలాంటిదే క్రైస్తవ వేదాంతశాస్త్రములో కూడా జరుగుతుంది. మనము జ్ఞానులమైనట్లయితే, వేదాంతశాస్త్రములోని అధికారముల మాటను వింటాము. మనలను సరైన మార్గములో నడిపించుటకు మార్గదర్శిగా ఉండువారి కొరకు వెదకుచు వారి మాటలను జాగ్రత్తగా వింటాము. ఇప్పుడు ఆరంభములో, క్రైస్తవ వేదాంతశాస్త్రములో అధికారమును గూర్చిన ప్రశ్న చాలా సులువైన విషయముగా అగుపిస్తుంది. శతాబ్దముల తరబడి క్రైస్తవులు వేదాంతశాస్త్రములో మార్గదర్శకము కొరకు అన్వేషించగా, కొన్ని అతి ప్రాముఖ్యమైన అభ్యాసిక సమస్యలు తలెత్తుటను వారు గమనించారు. క్రైస్తవ వేదాంతశాస్త్రములో మనకు ఎటువంటి అధికారము కావాలి? అది మనకు ఎక్కడ లభ్యమవుతుంది?

మీ వేదాంతశాస్త్రమును కట్టుట అను మన పాఠ్యక్రమములోని ఈ నాలుగవ పాఠమునకు "వేదాంతశాస్త్రములోని అధికారము" అని పేరుపెట్టాము, ఎందుకంటే మన వేదాంతశాస్త్రమును నిర్మించుచుండగా అధికారమును కనుగొని అనుసరించుటలో ఎదురయ్యే ముఖ్యమైన సమస్యలను ఇక్కడ చూడబోతున్నాము.

సంఘ చరిత్రలోని మూడు వేర్వేరు కాలములలో క్రైస్తవులు ఈ విషయములతో ఎలా వ్యవహరించారు అను విషయము మీద దృష్టిపెడదాము. మొదటిగా, మధ్యకాలిక రోమన్ కాథలిక్ సంఘములో వేదాంతశాస్త్ర అధికారమును గూర్చిన దృక్పథములను క్రోడీకరించుదాము; రెండవదిగా, ఆదిమ ప్రొటెస్టెంట్లు వేదాంతశాస్త్ర అధికారమును ఎలా అర్థం చేసుకున్నారో చూద్దాము; మరియు మూడవదిగా, నేటి కాల ప్రొటెస్టెంట్లు ఈ విషయములతో ఎలా వ్యవహరించాలో మనము చూద్దాము. వేదాంతశాస్త్రములోని అధికారమును గూర్చి మధ్యకాలిక రోమన్ కాథలిక్ సంఘము యొక్క అభిప్రాయముతో మొదట ఆరంభించుదాము.

## మధ్యకాలిక రోమన్ కాథలిక్ వాదము

ఈ పాఠములలో మనము ముఖ్యముగా పునరుద్ధరణ లేక ప్రొటెస్టెంట్ వేదాంతశాస్త్రము మీద ఎక్కువ దృష్టిపెడుతున్నాము, కాని ప్రొటెస్టెంట్ దృక్పథాలకు నేపథ్యముగా మధ్యకాలిక రోమన్ కాథలిక్



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు అనేక ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

వాదముతో ఆరంభించుట ఉపయోగకరముగా ఉంటుంది. మనము ముందు చూడబోవుతున్నట్టు, వేదాంతశాస్త్రములోని అధికారమును గూర్చి పునరుద్ధరణ అభిప్రాయము మధ్యకాలిక సంఘములో జరిగిన తప్పిదములకు ప్రతిస్పందనగా అభివృద్ధి చెందినది.

మనము మధ్యకాలిక సంఘమును గూర్చి అన్వేషించుచుండగా, రెండు విషయములను చూస్తాము: మొదట, బైబిలు అధికారమును గూర్చి మధ్యకాలిక సిద్ధాంతము; మరియు రెండవది, దానికి పరిణామముగా సంఘ అధికారమును గూర్చిన దృక్పథము. మొదటిగా మధ్యకాలిక రోమన్ కాథలిక్ సంఘములో లేఖనము యొక్క అధికారమును చూద్దాము.

## లేఖనము యొక్క అధికారము

పునరుద్ధరణకు ముందు, సంఘములోని పలువురు వ్యక్తులు మరియు క్రమములు లేఖనములతో వేర్వేరు విధములుగా వ్యవహరించారు. అయినను, కనీసం సిద్ధాంతపరంగానైనా మధ్యకాలిక వేదాంతశాస్త్రవేత్తలలో అనేక మంది లేఖనముల యొక్క అధికారమును నమ్మారు. అయితే ఆచరణాత్మకముగా మాత్రం, లేఖనము యొక్క అధికారము పట్ల సమర్పణ కలిగి వ్యవహరించుటకు అసాధ్యమైయ్యే రీతిలో మధ్యకాలిక సంఘము బైబిలుతో వ్యవహరించింది.

ఈ సమస్యను గూర్చి పరిశోధించుచుండగా, మనము మూడు విషయములను చూస్తాము: మొదటిగా, మధ్యకాలిక కాలములో బైబిలు ప్రేరణను గూర్చి తీవ్రమైన అభిప్రాయము; రెండవదిగా, లేఖన అర్థమును గూర్చి అనేక అభిప్రాయములు; మరియు మూడవదిగా, బైబిలులోని అస్పష్టతలను గూర్చి అతిశయోక్తికరమైన వాదనలు. లేఖనము యొక్క ప్రేరణను గూర్చి మధ్యకాలిక దృక్పథమును గూర్చి మొదట చూద్దాము.

### ప్రేరణ

చాలా వరకు, మధ్యకాలిక కాథలిక్ వేదాంతశాస్త్రవేత్తలు బైబిలు పూర్తిగా దేవుని ద్వారా ప్రేరేపించబడినదని మరియు అది మానవ పరికరముల ద్వారా మన మధ్యకు వచ్చిందని ఉద్ఘాటించారు. అయితే దురదృష్టవశాత్తు, సంఘ చరిత్ర యొక్క ఈ కాలములో, ప్రేరణను అర్థము చేసుకొనుటలో అనేకమంది వేదాంతశాస్త్రవేత్తలు తీవ్రమైన స్థాయిలకు వెళ్లారు. వారు లేఖనముల యొక్క దైవిక మూలములను ఎంతగా వక్కాణించారంటే లేఖనముల యొక్క మానవ మరియు చారిత్రిక మూలములను వారు ఉపేక్షించారు. మధ్యకాలములో బైబిలు యొక్క దైవిక మూలముల మీద మితిమీరిన ఉద్ఘాటనకు అనేక కారణములు ఉన్నాయి.

ఉదాహరణకు, మధ్యకాలిక వేదాంతశాస్త్రవేత్తలు నియో-ప్లాటో వాదము మరియు అరిస్టోటిల్ వాదము వంటి గ్రీకు తత్వవాదముల మీద ఎక్కువగా ఆధారపడ్డారు, మరియు ఈ తత్వములు క్రైస్తవ వేదాంతశాస్త్రము యొక్క విభాగములు మరియు ప్రాధాన్యతలను అనేక విధాలుగా శాసించాయి. ఈ తత్వములు తాత్కాలిక మరియు చారిత్రిక వాస్తవాల కంటే ఎక్కువగా నిత్య వాస్తవములకు విలువనిచ్చాయి కాబట్టి, లేఖనముల యొక్క పరలోక మూలములు చారిత్రిక మరియు మానవ మూలముల కంటే దాని స్వభావమునకు ప్రాముఖ్యమైనవని క్రైస్తవ వేదాంతశాస్త్ర వేత్తలు ఆలోచించుట ఆరంభించారు.

దీనిని మించి, మధ్యకాలిక బైబిలు పండితులకు బైబిలు దినముల యొక్క పురాతన చరిత్ర తెలియదు కాబట్టి బైబిలు యొక్క చారిత్రక సందర్భములను వారు ఆచరణాత్మకముగా ఉపయోగించుకోలేకపోయారు. కాబట్టి, వారికి తెలిసిన దానిని వారు వక్కాణించారు — అది పరలోకమందున్న నిత్య దేవుడు బయలుపరచిన ఎనలేని సత్యములు బైబిలులో ఉన్నవి — మరియు వారు చాలా వరకు ఇతర విషయములకు తక్కువ ప్రాధాన్యతనిచ్చారు.

బైబిలు యొక్క దైవిక మూలముల మీద మధ్యకాలిక సంఘము చూపిన ఉద్ఘాటన లేఖనము యొక్క అర్థమును గూర్చి కూడా దురదృష్టకరమైన నమ్మకమునకు దారి తీసింది. లేఖనము యొక్క పరలోక మూలముల కారణంగా బైబిలు ఇతర పుస్తకములు తెలియజేసిన విధముగా అర్థమును తెలియపరచలేదను ఒక ప్రచలిత ఊహాగానమునకు దారితీసింది. కాని, దేవుడు వాటిని ప్రేరేపించాడు కాబట్టి, లేఖనములు అనేక అర్థములతో ఉప్పొంగాయి. లేఖన భాగములకు అనేక అర్థములు కలవు అనేది బైబిలు ప్రేరణకు ఒక రుజువు అని నమ్మిన అగస్టిన్ ను అనేక మంది మధ్యకాలిక వేదాంతశాస్త్రవేత్తలు అనుసరించారు.

ఆన్ క్రిస్టియన్ డాక్ట్రిన్ యొక్క మూడవ పుస్తకములో అగస్టిన్ దీనిని వ్రాసిన విధానమును చూడండి:

> . . . లేఖనము యొక్క అవే పదములకు రెండు లేక ఎక్కువ అనువాదములను ఉపయోగించినప్పుడు, రచయిత వ్రాసిన అర్థము కనుగొనబడకపోయినప్పటికీ, అపాయమేమియు లేదు . . . ఎందుకంటే, అవే పదములు పలు విధములుగా అర్థము చేసుకొనబడుట కంటే ఎక్కువగా పరిశుద్ధమైన లేఖనముల విషయములో దేవుడు మరింత ఉదారమైన మరియు మరింత ఫలవంతమైన ఏ ఏర్పాటును చేయగలడు?

అనేక విధాలుగా, లేఖనములను గూర్చి అగస్టిన్ కలిగియున్న ఉన్నత అభిప్రాయమును మనము మెచ్చుకోవచ్చు. బైబిలు ఒక సాధారణమైన పుస్తకము కాదు, మరియు అది దేవుని ద్వారా ప్రేరేపించబడినది అని దాని యొక్క అసాధారణమైన గుణములు తెలియజేస్తాయి. బైబిలులోని అనేక విషయములు దేవుని యొక్క అసాధారణమైన నడిపింపు ఆధారంగానే వివరించబడగలవని మనము అంగీకరిస్తాము.

### అర్థము

కాని అగస్టిన్ యొక్క దృక్పథము దీనిని మించినదిగా ఉన్నది. దైవిక ప్రేరేపణ వలన బైబిలులోని అనేక వాక్య భాగములు పలు అర్థములను పొందుకున్నాయని అతడు నమ్మాడు. బైబిలు యొక్క మానవ రచయితలు మనకు తెలియజేయదలచిన ఆలోచనల మీద దృష్టిపెట్టకుండా, దేవుడు యోచించిన అనేక అర్థముల మీద మన దృష్టిని ఉంచాలని అగస్టిన్ నమ్మాడు. ఆయన అభిప్రాయములను మరియు అనుసంధాన అభిప్రాయములను మనము “సాంప్రదాయిక బహుసంయోజకము” అని పిలుద్దాము, అనగా బైబిలు వాక్య భాగములు దేవుని యొద్ద నుండి వచ్చుచున్నవి కాబట్టి వాటిలో అనేక స్థాయిలు కలిగిన అర్థము లేక విలువ ఉన్నది.

ఈ సాంప్రదాయిక బహుసంయోజకము యొక్క అత్యంత ప్రసిద్ధిగాంచిన వ్యక్తీకరణ జాన్ కస్సియన్ ప్రవేశపెట్టిన క్వాడ్రిగ అని పిలువబడిన అనువాద పద్ధతి కావచ్చు. ఈ పద్ధతి ప్రకారం, ప్రతి లేఖన భాగముకు కూడా నాలుగు వేర్వేరు భావములు ఉన్నట్లు చూడాలి. మొదటిది, అక్షరార్థ భావము అనగా లేఖన భాగము యొక్క సామాన్య లేక సూటైన అనువాదము. రెండవది, దృష్టాంత భావము అనేది సైద్ధాంతిక సత్యము కొరకు లేఖన భాగములను ఉపమాలంకారములుగా అనువదించింది. మూడవది, రూపక లేక నైతిక భావము అనేది క్రైస్తవ స్వభావమునకు నైతిక మార్గదర్శకాలను ఇచ్చింది. మరియు నాల్గవది, సాదృశ్య భావము అనేది కడవరి దినములలో దేవుని వాగ్దానములు నరవేర్చబడు భవిష్యత్తు పరిపూర్ణతను గూర్చి మాట్లాడు విధముగా లేఖన భాగములను అనువదించింది.

క్వాడ్రిగ యొక్క వివరములు మరియు సాంప్రదాయిక బహుసంయోజకములోని ఇతర వ్యక్తీకరణములు మన ఉద్దేశముల కొరకు అంతగా ప్రాముఖ్యమైనవి కావు, మరియు అనేక మంది రచయితలు వీటిని ఇతర స్థలములలో వివరించారు. పునరుద్ధరణ సమయమునకు, చాలా వరకు, బైబిలు భాగముల యొక్క అర్థములు నేడు మనము సామాన్య లేక సాధారణ అర్థము అని పిలుచుకునే దానికి మించిపోయాయని కాథలిక్ వేదాంతశాస్త్రవేత్తలు నమ్మారనే అవగాహన మాత్రమే ఇక్కడ మనకు అవసరమైయున్నది. మరియు ముఖ్యముగా, ఈ అదనపు అర్థములు బైబిలు రచయితలు తెలియజేయగోరిన అర్థము మీద ఆధారపడియుండలేదని వారు నమ్మినట్లు అనిపిస్తుంది. వాస్తవానికి, లేఖన భాగము యొక్క అక్షరార్థ లేక సామాన్య అర్థము గంభీరమైన వేదాంతశాస్త్ర విశ్లేషణకు సరిపోదని చాలా సార్లు పరిగణించబడుతుంది. బదులుగా, వేదాంతశాస్త్రవేత్తలు దాగియున్న లోతైన అర్థములకు విలువనిచ్చుటకు ప్రోత్సహించబడిరి, ఎందుకంటే అవి దేవుని మనస్సు యొక్క లోతును సంఘమునకు బయలుపరచాయి.

## అస్పష్టత

లేఖనము యొక్క ప్రేరణ మరియు అర్థము మీద మధ్యకాలిక అవగాహన బైబిలు యొక్క మరొక గుణము మీద మితిమీరిన ఉద్ఘాటనను ఉంచుటకు దారితీసింది: దాని అస్పష్టత. విశేషమైన అసాధారణ మెళకువలు ఇవ్వబడిన వారికి మినహా బైబిలు అత్యంత అస్పష్టమైన పుస్తకముగా పరిగణింపబడింది.

పునరుద్ధరణకు ముందు నివసించిన సగటు క్రైస్తవునికి బైబిలులోని విషయములు అస్పష్టముగా కనిపించాయి అను విషయం మనలను ఆశ్చర్యపరచకూడదు. మొదటి స్థానంలో, బైబిళ్ళు ఆ రోజుల్లో ఎంత తక్కువగా ఉండేవంటే ఇంచుమించు ఎవరికీ అందుబాటులో ఉండేవి కావు. అంతేగాక, లేఖనము మరియు వేదాంతశాస్త్రమునకు ఆ దినములలో  ల్యాటిన్ ప్రాథమిక భాషగా ఉండేది, మరియు దానిని పూర్తిగా ఉపయోగించుటకు ఉన్నత చదువులు చదువుకున్నవారు మినహా ఎవ్వరికీ  ల్యాటిన్ అర్థమయ్యేది కాదు. కాబట్టి, ఆ కాలములో ఒక సగటు క్రైస్తవునికి బైబిలు ఒక మూయబడిన పుస్తకముగా ఉన్నదని మనము అర్థము చేసుకోవచ్చు.

కాని బైబిలు చదువుటకు సామర్థ్యము మరియు అవకాశము ఉన్న వారికి కూడా లేఖనములు అస్పష్టముగా అనిపించేవి. ఒక సామాన్య ఊహకు దాగియున్న అనేక పొరలు కలిగిన అర్థమును దేవుడు లేఖనములకు ఇచ్చాడు.

ఒకరు మూయబడిన ఖజాన కలిగిన ఒక పెట్టె యొక్క చిత్రమును మీకు చూపించి దాని లోపల ఏముందో చెప్పమని మిమ్మును అడిగిన సందర్భమును ఊహించుకోండి. అవును, ఆ ఖజాన



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

దాగియున్నది కాబట్టి పెట్టె లోపల ఏమున్నదో కనుగొనుట అసాధ్యమవుతుంది. మధ్యకాలిక సంఘములో బైబిలు పరిస్థితి కూడా ఇలాంటిదే.

పునరుద్ధరణ నాటికి, బైబిలు యొక్క అస్పష్టతను గూర్చిన నమ్మకము వేదాంతశాస్త్ర అభివృద్ధి మీద బైబిలు ఆచరణాత్మక లేక నిజమైన అధికారమును కలిగియుండుటను అసాధ్యము చేసింది. స్పష్టముగా, బైబిలు అనేది క్రైస్తవ వేదాంతశాస్త్రమునకు దేవుడు ప్రేరేపించిన ఒక ఖజాన పెట్టెగా మాత్రమే మిగిలిపోయింది. కాని అన్ని ఆచరణాత్మక ఉద్దేశముల కొరకు, బైబిలు మూయబడినది; అది ఎంత అస్పష్టముగా ఉండేదంటే అది వేదాంతశాస్త్రవేత్తలను వారి అన్వేషణలలో నడిపించగలిగేది కాదు.

లేఖనము యొక్క అధికారమును గూర్చి మధ్యకాలిక అభిప్రాయమును దృష్టిలో ఉంచుకొని, ఇప్పుడు మన రెండవ విషయమును చూచుటకు మనము సిద్ధముగా ఉన్నాము: మధ్యకాలిక సంఘములో సంఘ వేదాంతశాస్త్రము యొక్క అధికారము.

## సంఘము యొక్క అధికారము

సంఘ అధికారమును గూర్చి మధ్యకాలిక అభిప్రాయము మధ్యకాలిక లేఖన సిద్ధాంతము లేవనెత్తిన సమస్యలకు విరుగుడుగా అభివృద్ధి చేయబడింది. బైబిలు అస్పష్టమైనదిగా పరిగణించబడినది కాబట్టి, అది వేదాంతశాస్త్రము మీద అధికారము కలిగినదిగా పని చేయలేకపోయింది. ఇందుకు ఫలితంగా, సంఘ అధికారము వేదాంతశాస్త్రములో ఒక ప్రాముఖ్యమైన పాత్రను పోషించుట ఆరంభమయ్యింది.

ఈ సంఘ అధికారము యొక్క ప్రత్యేక పాత్రను అర్థము చేసుకొనుటకు, మనము రెండు దిశలను చూద్దాము: మొదటిగా, తమకు ముందు కాలములో సంఘము యొక్క అధికారమును గూర్చి మధ్యకాలిక వేదాంతశాస్త్రవేత్తలు ఎలా అర్థము చేసుకున్నారు; మరియు రెండవది, వారు సమకాలీన సంఘ అధికారమును ఎలా అర్థము చేసుకున్నారు. మునుపటి కాలములో సంఘ వేదాంతశాస్త్రము యొక్క అధికారముతో ముందు మొదలపెట్టుదాము.

### మునుపటి అధికారములు

పునరుద్ధరణ కాలానికి, మునుపటి కాలములోని సంఘ అధికారమును గూర్చి కాథలిక్ సంఘము ఒక విశాలమైన పద్ధతిని అభివృద్ధి చేసింది. అవును, లేఖనములను వారు సంఘము యొక్క వారసత్వములో ఒక భాగముగా చూసారు. అయినను, మనము ముందు చూసినట్లు, మధ్యకాలిక సమయము నాటికి, లేఖనముల యొక్క బోధలు ఎంత అస్పష్టముగా మారాయంటే మార్గదర్శకము కొరకు ఇతర వనరుల యొక్క అవసరము కలిగింది. దీనికి పరిణామముగా, వారు దేనిని నమ్మవలెనో తెలుసుకొనుటకు మధ్యకాలిక వేదాంతశాస్త్రవేత్తలు సంఘ వేదాంతశాస్త్రము యొక్క చరిత్రను పరిశీలించుట ఆరంభించారు. మరియు వారిలో ఎక్కువ మంది సంఘ చరిత్రను ఆయన ప్రజలను సత్య మార్గములలో నడిపించు దేవుని చరిత్రగా చూచారు. ఈ కారణము చేత, సంఘము మునుపు బోధించిన విషయములు మధ్యకాలిక వేదాంతశాస్త్రవేత్తలకు రెండు విధములుగా ఆసక్తిని కలిగించాయి.

ఒక వైపు, ఆదిమ సంఘ పితరులకు ఎక్కువ ధ్యాస ఇవ్వబడింది. పోలికార్ప్, ఇగ్నేషియస్, ఐరేనియస్, తెర్తుల్లు మరియు జస్టిన్ మార్టిర్, మరియు తరువాత సంఘ పితరులైన అగస్టిన్, అథనేషియస్ మరియు జెరోం వంటి మనుషుల యొక్క రచనలు — వీరు సంఘము యొక్క పలు

క్రమములను గూర్చిన నమ్మికల మీద లోతైన ప్రభావమును చూపారు. ఇప్పుడు, ఈ పితరులు సాధారణముగా సర్వజ్ఞులుగా పరిగణించబడరు, మరియు సంఘము యొక్క వేర్వేరు శాఖలు వేర్వేరు పితరుల సంప్రదాయములకు ప్రాధాన్యతనిస్తారు.

అయినను, మునుపటి కాలములోని ఈ గొప్ప వేదాంతశాస్త్రవేత్తలకు దేవుడు విశేషమైన మెళకువలను అనుగ్రహించాడని మరియు సంఘము వారి బోధనలకు ప్రత్యేకమైన ఆసక్తిని చూపించాలని చాలా వరకు ఊహించబడినది. ఆదిమ సంఘ పితరుల నుండి ఏదో ఒక విధమైన సమర్థన లేకుండా చాలా అరుదుగా మధ్యకాలిక వేదాంతశాస్త్రవేత్తలు వేదాంతశాస్త్ర ప్రకటనలను చేశారు. మరొక వైపు, మధ్యకాలిక సంఘము సంఘము యొక్క ఎక్యుమినికాల్ సభల మీద మరి ఎక్కువగా ఆధారపడింది: నైకియ సభ, కోన్స్టెంట్నోపెల్ సభ, ఛాల్సిడోన్ సభ. ఈ సభలు మరియు ఇతర సభలలో చేయబడిన నిర్ధారణలను చాలా గంభీరముగా తీసుకునేవారు. అన్ని అభ్యాసిక ఉద్దేశముల నిమిత్తం, మధ్యకాలిక వేదాంతశాస్త్రవేత్తలు వాటిని బైబిలు బోధనల యొక్క నిస్సందేహమైన క్రోడీకరింపులుగా పరిగణించారు. వాటికి అసమ్మతి తెలుపుటను క్రీస్తు మరియు లేఖనములకు అసమ్మతి తెలుపుటకు సమానంగా భావించేవారు. శతాబ్దములు గడుచుచుండగా, పితరుల యొక్క అనేక బోధలు మరియు ఎక్యుమినికల్ సభల యొక్క ఆవిష్కరణలు అధికారిక సంఘ సాంప్రదాయములుగా రూపొందాయి. మరియు ఈ సాంప్రదాయములు బలపరచబడగా, అవి సంఘము యొక్క విశాలమైన సిద్ధాంతములను రూపొందించుటలో సహాయపడ్డాయి. ఈ సంఘ సిద్ధాంతములను మానవులు స్థాపించిన నిర్బలమైన వేదాంతశాస్త్రముగా పరిగణించలేదు గాని, లేఖనములతో సమానత్వము కలిగియున్న వేదాంతశాస్త్రముగా పరిగణించారు. వాస్తవానికి, అన్ని ఉద్దేశముల కొరకు, లేఖనముల స్థానములో సంఘ సిద్ధాంతములను ఉపయోగించుట ఆరంభించారు. పునరుద్ధరణకు ముందు నమ్మకమైన క్రైస్తవులు "బైబిలు ఏమి చెబుతుంది?" అని అడిగే అవకాశము లేదు గాని, "సంఘము ఏమి చెబుతుంది?" అని మాత్రమే అడగవలసియుండేది.

మధ్యకాలిక సంఘమునకు మునుపటి కాల సంఘ అధికారములు ఎంతో ప్రాముఖ్యమైయున్నా, ఆ సమయములో లేఖన సిద్ధాంతము సమకాలీన సందర్భములో ఉన్నత వేదాంతశాస్త్ర అధికారము యొక్క అవసరతను కూడా సృష్టించింది.

### సమకాలీన మధ్యకాలిక అధికారములు

స్పష్టముగా, సంఘము సిద్ధాంతపరంగా మాత్రం బైబిలు యొక్క అధికారమును ఉద్ఘాటించుటను కొనసాగించింది. అయితే మునుపటి కాలములో నిర్ణయించబడని సమకాలీన సమస్యల విషయములో మాత్రం సంఘమునకు మార్గదర్శకమును ఇచ్చుటలో బైబిలు అస్పష్టతను కనుపరచింది. కాబట్టి, ప్రస్తుత వేదాంతశాస్త్ర వివాదముల విషయములో సంఘము ఏ విధముగా మార్గాదర్శకమును పొందవలసియుండినది?

సులువుగా చెబితే, సంఘము యొక్క అధికార క్రమములో సజీవ అధికారముల వ్యవస్థను దేవుడు స్థాపించాడని మధ్యకాలిక వేదాంతశాస్తవేత్తలు నమ్మారు, మరియు ఈ అధికార క్రమము క్రీస్తు శరీరమునకు నిస్సందేహమైన బోధనను ఇచ్చింది. ప్రస్తుత వివాదములను పరిష్కరించు అధికారము యాజకులు, బిషప్పులు మరియు సంఘము యొక్క సర్వజ్ఞ అధికారిగా అనేకుల ద్వారా పరిగణించబడిన పోప్ లకు ఇవ్వబడింది. ఒక వేదాంతశాస్త్ర నిర్ణయమును నిర్ధారించవలసివచ్చినప్పుడు,

విశ్వాసులు “బైబిలు ఏమి చెబుతుంది?” అని అడిగే అధికారమును కలిగియుండలేదు. బదులుగా “సంఘము యొక్క అధికార క్రమము ఏమి చెబుతుంది?” అని అడుగునట్లు వారు ప్రోత్సహింపబడేవారు.

కొన్ని దశాబ్దముల క్రితం తూర్పు ఐరోపాలో కాథలిక్ జనాభా ఎక్కువగా ఉన్న దేశములో వీధి సువార్తను ప్రకటించువానిగా సేవచేసాను. ఒక సందర్భములో, ఒక యవనస్తునికి నేను ఒక బైబిలు ఇవ్వబోయాను. అతడు మాట్లాడుట మానివేశాడు, మరియు బైబిలును తిరస్కరించాడు. “నాకు బైబిలు అర్థము కాదు. మా యాజకుడు నాకు దాని అర్థము చెప్పాలి.” అని అతడు నాతో అన్నాడు. “లేదు, నీవు దానిని అర్థము చేసుకోవచ్చు,” అని నేను అతనితో చెప్పాను మరియు బైబిలులోని యోహాను 3:16 తెరచి “ఈ వచనమును ఏమి చెబుతున్నదో చదివి చెప్పమని” అడిగాను. అతడు ఎంతో ఏకాగ్రతతో యోహాను 3:16ను చదివి, “దీని అర్థము ఏమిటో నేను గ్రహించలేనని నీకు చెప్పాను కదా; నా సేవకుడు నాకు దీనిని వివరించాలి” అని అతడు అన్నాడు. ఈ యవ్వనుడు ఆధునిక యుగములో నివసిస్తున్నప్పటికీ, బైబిలు పట్ల అతడి ధోరణి మధ్యకాలములోని అనేక మంది పాశ్చాత్య క్రైస్తవులను పోలియున్నది.

దేవుని చిత్తమును అర్థము చేసుకొనుటకు సంఘ అధికారములు మాత్రమే మార్గమైతే, సామాన్య క్రైస్తవులు బైబిలు పట్ల ధ్యాస చూపుటకు ఏ మంచి కారణమూ లేదు. కాబట్టి, లేఖనములు గాక సంఘము యొక్క అధికారిక అధికార క్రమము సమకాలీన వేదాంతశాస్త్రమునకు సర్వజ్ఞమైన మార్గదర్శిగా పని చేసింది.

ఈ మధ్యకాలిక ధోరణులను దృష్టిలో పెట్టుకొని, ఆదిమ ప్రొటెస్టెంట్లు బైబిలు అధికారమును మరియు సంఘ అధికారమును అర్థము చేసుకొనిన విధానమును మెచ్చుకొను స్థితిలో మనము ఉన్నాము.

## ఆదిమ ప్రొటెస్టెంట్ వాదము

అనేక విధాలుగా, కాథలిక్కులు మరియు ప్రొటెస్టెంట్లు మధ్య తలెత్తిన వివాదమునకు అధికారమును గూర్చిన ప్రశ్న కేంద్రమైయున్నది. బైబిలు సంఘమునకు మార్గదర్శిగా పని చేస్తుందా లేక భూత వర్తమాన సంఘ అధికారమును శాసిస్తుందా?

మొదటిగా మనము బైబిలు అధికారమును గూర్చి ప్రొటెస్టెంట్ అభిప్రాయమును చూద్దాము, మరియు రెండవదిగా సంఘ అధికారమును గూర్చి ప్రొటెస్టెంట్ అభిప్రాయమును చూద్దాము. లేఖనము యొక్క అధికారమును గూర్చి ప్రొటెస్టెంట్ అభిప్రాయమును మొదట చూద్దాము.

### లేఖనము యొక్క అధికారము

మనము ముందు చూసినట్లు, లేఖనము పట్ల మధ్యకాలిక కాథలిక్ అభిప్రాయము అనేక ప్రాముఖ్యమైన విధములలో తీవ్రముగా ఉన్నది. ఈ భాగంలో, ప్రేరణ, అర్థము మరియు లేఖనము

యొక్క స్పష్టతలను గూర్చిన సిద్ధాంతములను పునర్నిర్మించుట ద్వారా ఆదిమ ప్రొటెస్టెంట్లు ఈ తప్పిదములకు స్పందించారని మనము చూస్తాము. మొదట ప్రేరణ సిద్ధాంతమును పరిగణించుదాము.

## ప్రేరణ

మధ్యకాలిక వేదాంతశాస్త్రవేత్తల వలెనే, లేఖనములకు దైవిక మరియు మానవ మూలములు కలవని పునరుద్ధరణకర్తలు కూడా నమ్మారని ఆరంభములోనే మనము తెలియజేయవలసియున్నది. మరొక వైపు, వారు బైబిలును దేవుని యొద్ద నుండి వచ్చిన అసామాన్యమైన పుస్తకముగా పరిగణించారు. లేఖనములు దేవుని ప్రజల యొద్దకు దైవిక ప్రేరణ ద్వారా వచ్చాయని లూథర్, జ్వింగ్లి, మరియు కెల్విన్ ధృడముగా ఉద్ఘాటించారు. 2 తిమోతి 3:16లోని అపొస్తలుడైన పౌలు యొక్క మాటలను వారు అతి గంభీరముగా పరిగణించారు.

> . . . దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్షచేయుటకును ప్రయోజనకరమై యున్నది (2 తిమోతి 3:16).

ఈ వాక్య భాగము బోధించుచున్నట్లు, లేఖనములు దేవుని యొద్ద నుండి కలిగినవి, మరియు పూర్తిగా ఆధారపడదగిన విశేష ప్రత్యక్షతను దేవుని ప్రజలకు ఇచ్చుటకు అవి రూపొందించబడినవి.

దేవుని హస్తము లేఖనములను తప్పిదముల నుండి కాపాడెనని పునరుద్ధరణకర్తలు నమ్మారు. వర్తమాన, భూత, భవిష్యత్త్ కాలములను గూర్చి దేవుడు అసామాన్యమైన రీతిలో బైబిలు రచయితలకు సమాచారమునిచ్చాడు, మరియు వారు వ్రాసిన ప్రతిది సత్యమగునట్లు ఆయన వారి రచనలపై నాయకత్వం వహించాడు. అన్నిటి కంటే ముఖ్యముగా, దైవిక ప్రేరణ లేఖనములకు సాటిలేని, నిస్సందేహమైన అధికారమును ఇచ్చింది.

అయితే లేఖనముల యొక్క మానవ రచయితలు బైబిలు యొక్క అంశములు మరియు అర్థము విషయములో విశేషమైన తోడ్పాటును ఇచ్చారని గుర్తించుట ద్వారా పునరుద్ధరణకర్తలు మధ్యకాలిక సంఘము చేసిన తప్పిదములను నివారించారు. బైబిలును పరలోకము నుండి ఊడిపడిన ఒక పుస్తకముగా పరిగణించకుండా, లేఖనములు చారిత్రిక ప్రక్రియలో మానవ సాధనముల ద్వారా వచ్చాయని ఆదిమ ప్రొటెస్టెంట్లు వక్కాణించారు. మానవ కర్తృత్వము గూర్చిన ఈ విషయము యేసు మరియు బైబిలు రచయితలు బైబిలు పట్ల చూపిన ధోరణిలో స్పష్టముగా కనపడుతుంది.

ఉదాహరణకు, మత్తయి 22:41-45లో మనము ఇలా చదువుతాము:

> ఒకప్పుడు పరిసయ్యులు కూడియుండగా యేసు వారిని చూచి క్రీస్తునుగూర్చి మీకేమి తోచుచున్నది? ఆయన ఎవని కుమారుడని అడిగెను. వారు ఆయన దావీదు కుమారుడని చెప్పిరి. అందుకాయన ఆలాగైతే నేను నీ శత్రువులను నీ పాదముల క్రింద ఉంచువరకు నీవు నా కుడిపార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నా ప్రభువుతో చెప్పెను అని దావీదు ఆయనను ప్రభువని ఆత్మవలన ఏల చెప్పుచున్నాడు? . . . అని వారినడిగెను.



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

(మత్తయి 22:41-45)

ఈ వాక్యభాగములో యేసు కీర్తనలు 110:1ని ఉపయోగిస్తూ, ఈ లేఖన భాగము యొక్క మానవ రచయితయైన దావీదు వైపు దృష్టి మళ్లిస్తూ పరిసయ్యులను విచ్ఛిన్నం చేశాడు. మెస్సీయ దావీదు యొక్క వంశస్థుడైయుంటాడని యేసు మరియు పరిసయ్యులు ఇరువురు ఒప్పుకున్నారు. కాని మొదటి శతాబ్దపు పాలస్తీనలో, దావీదు సామాన్యముగా అతని యొక్క వారసులను "ప్రభువు" అని పిలచియుండేవాడు కాదు.

కాబట్టి, దావీదు ఈ బిరుదును తన కుమారునికి ఎందుకు ఇచ్చాడో వివరించమని యేసు పరిసయ్యులను కోరాడు. ఇక్కడ లేఖనము యొక్క అర్థము కొంత వరకు దాని మానవ రచయిత యొక్క జీవిత వివరణల మీద ఆధారపడియున్న సత్యము మీద యేసు యొక్క తర్కము ఆధారపడినదని గమనించండి. ఇలాంటి ఉదాహరణలు బైబిలు రచయితలు మరియు పాత్రలైన మోషే, యెషయా, యిర్మీయా, దావీదు, పౌలు మరియు దేవుని వాక్యము యొక్క ఇతర మానవ సాధనములలో విరివిగా ఉన్నాయి. ఈ మానవ సాధనములు లేఖనముల పట్ల గొప్ప వ్యక్తిగత తోడ్పాట్లను ఇచ్చారు.

ఈ ఉదాహరణలు మరియు ఇతర ఉదాహరణల ద్వారా, లేఖనములు నిజమైన మానవ సందర్భములలో నుండి పుట్టాయని, మరియు కొన్ని ప్రత్యేకమైన చారిత్రిక సందర్భముల కొరకు వారు వాటిని రచించారని పునరుద్ధరణకర్తలు సరిగానే నిర్ధారించారు. క్రైస్తవులు లేఖనములను సరిగా అర్థము చేసుకోవాలంటే, వారు కేవలం లేఖనము యొక్క దైవిక మూలముల మీద మాత్రమే గాక, మానవ, చారిత్రిక మూలముల మీద కూడా ఉద్ఘాటన చూపవలెను.

బైబిలు ప్రేరణ యొక్క మానవ కోణమునకు ప్రాముఖ్యతనిచ్చుట పునరుద్ధరణకర్తలకు కేవలము ఒక సిద్ధాంతము మాత్రమే కాదు; వారు లేఖనముల యొక్క అర్థమును గూర్చి ఆలోచించిన విధానము మీద కూడా అది ప్రభావము చూపింది.

## అర్థము

మనము ఈ విషయమును ఇలా క్రోడీకరించవచ్చు: బైబిలులోని దాగియున్న దైవిక అర్థముల కొరకు వెదకుట ద్వారా మధ్యకాలిక రోమన్ కాథలిక్ వాదమును అనుసరించుటకు బదులుగా, పునరుద్ధరణకర్తలు తమ అనువాదములన్నిటిని బైబిలు భాగముల యొక్క అక్షరార్థ భావము మీద, అనగా తమ వాస్తవిక శ్రోతలకు బైబిలు యొక్క మానవ రచయితలు తెలియజేయుటకు ప్రయత్నించిన అర్థము మీద స్థిరపరచుటకు ప్రయత్నించారు.

ఇప్పుడు, ఆదిమ ప్రొటెస్టెంట్లు లేఖన అర్థము కొరకు మధ్యకాలిక పద్ధతుల నుండి పూర్తిగా విడిపోలేదని మనము తెలుసుకోవాలి. కొన్ని సార్లు, సాంప్రదాయిక బహుసంయోజకము యొక్క గురుతులు పునరుద్ధరణ రచనలలో కూడా కనిపించాయి. ఉదాహరణకు, కీర్తనలు గ్రంథము మీద లూథర్ వ్రాసిన వ్యాఖ్యానము ఈ అనువాద పద్ధతి మీద నిరంతర ఆధారమును చూపిస్తుంది. అయినను, తమ కాథలిక్ సహచరుల కంటే ఎక్కువగా పునరుద్ధరణకర్తలు మానవ రచయితలు తెలియజేసిన అర్థము మీద ఎక్కువ ఉద్ఘాటనను ఉంచారని మనము చెప్పవచ్చు. మరియు, చాలా వరకు, లేఖన భాగముల యొక్క అనేక అనువర్తనములను వారు లేఖన భాగము యొక్క అర్థము మీద ఆధారితము చేశారు. ప్రొటెస్టెంట్లకు, ఈ చారిత్రిక దృష్టి అనువాదమునకు కేంద్రమైయుండెను.

బైబిలు వాక్య భాగముల యొక్క అక్షరార్థ లేక స్వచ్ఛ అర్థము మీద ఆదిమ పునరుద్ధరణ పెట్టిన ఉద్ఘాటనను అర్థం చేసుకొనుటకు, ఈ వ్యాఖ్యాన పద్ధతి 15వ శతాబ్దములోని పునరుజ్జీవనోద్యమం ద్వారా పశ్చిమ ఐరోపాలో ముందుగానే ప్రారంభమైనదని జ్ఞాపకము చేసుకొనుట సహాయపడుతుంది.

పునరుజ్జీవనోద్యమం లేక "పునర్జన్మ" అను పేరు పునరుద్ధరణకు ముందు పశ్చిమ ఐరోపాలో చోటు చేసుకున్న సాంప్రదాయిక రోమ మరియు ముఖ్యముగా గ్రీకు సాహిత్యము మరియు సంస్కృతి పట్ల కలిగిన నూతన ఆసక్తిలో నుండి వెలువడింది. పునరుజ్జీవనోద్యమమునకు ముందు, పండితులు చాలా వరకు పురాతన గ్రీకు రచనలను అనువాదముల ద్వారానే నేర్చుకున్నారు, మరియు ఆ అనువాదములు కూడా చాలా వరకు సంఘము యొక్క పర్యవేక్షణలో జరిగాయి. వేర్వేరు సమయాలలో, సంఘము ఆచరణాత్మకముగా ప్లాటో, అరిస్టోటిల్ మరియు ఇతరులకు బాప్తిస్మమిచ్చింది, తద్వారా వారు క్రైస్తవ సిద్ధాంతమును సమర్థిస్తున్నట్లు అనువదించింది. కాని పునరుజ్జీవనోద్యమ కాలములో, సాంప్రదాయ కాలములోని పురాతన రచనలను సంఘము యొక్క పర్యవేక్షణ లేకుండా తాము కోరిన విధముగా అర్థము చేసుకొనుటలో మద్దతునిచ్చు సహాయకులను అనేక మంది పండితులు కనుగొన్నారు. మరియు ఆ రచనలను వాస్తవిక రచయితలు ఇచ్చిన అర్థములో అనువదించుట ఆరంభించారు. ఫలితంగా, ఉన్నత విలువలు గల సాంప్రదాయిక సాహిత్యము యొక్క అనువాదములు దాని యొక్క చారిత్రిక అర్థము మీద దృష్టి పెట్టుట ఆరంభించాయి, మరియు ఇవి సంఘము యొక్క బోధనలకు సంపూర్ణ భిన్నతను చూపాయి.

ఇప్పుడు, పునరుజ్జీవనోద్యమ కాలములో, హెబ్రీ మరియు గ్రీకు బైబిళ్ళ యొక్క నూతన ప్రతులు కూడా ముద్రించబడ్డాయి మరియు లేఖనము యొక్క అనువాదములో ఇది ఒక గొప్ప మార్పును తెచ్చింది. మనము ఇంతకు ముందు చూసినట్లు, ఈ దినములకు ముందు, బైబిలు భాగములు సంఘము యొక్క మార్గదర్శకములో మరియు సంఘ సిద్ధాంతములకు అనుగుణంగా అనువదింపబడేవి. అయితే పునరుజ్జీవనోద్యమ నియమములను అనుసరిస్తూ, అనేకమంది బైబిలు పండితులు, ముఖ్యముగా ప్రొటెస్టెంట్లు, లేఖనమును సంఘము యొక్క నియంత్రణ లేకుండా చదువుట ఆరంభించారు మరియు లేఖనముల యొక్క అనువాదములను వాస్తవిక చారిత్రిక అర్థము మీద ఆధారము చేయుటకు వారు ప్రయత్నించారు.

వాస్తవిక అర్థము లేక అక్షరార్థ భావమును అన్ని అనువాదములకు మూలముగా చేయు ప్రొటెస్టెంట్ ధోరణి లేఖనము యొక్క అర్థమును గ్రహించుటలో ఒక గొప్ప మార్పులోనికి నడిపించింది. ప్రతి బైబిలు భాగమునకు ఒక ఐక్య సంబంధిత అర్థమును గూర్చి ప్రొటెస్టెంట్లు మాట్లాడారు.

వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ అఫ్ ఫెయిత్ యొక్క మొదటి అధ్యాయం తొమ్మిదవ భాగం చెబుతున్నట్లు,

> **ఒక లేఖన భాగము యొక్క నిజమైన మరియు సంపూర్ణమైన భావము . . .**
> **అనేకము కాదు, కాని ఒకటే.**

ఈ దృక్పథమును మనము అర్థము యొక్క "ఏకసంయోగ" అభిప్రాయము అని పిలువవచ్చు.

అవును, బైబిలు భాగములు చాలా సార్లు అక్షరార్థ భావము యొక్క సామాన్య విశ్లేషణ సూచించు దాని కంటేఎక్కువ విషయాలను తెలియజేస్తాయని ప్రొటెస్టెంట్లు గ్రహించారు. లేఖనములలోని వాక్య భాగములకు వారి దినములలో వాస్తవిక రచయితలు అర్థము చేసుకొనిన దాని కంటే ఎక్కువగా క్రైస్తవ

సత్యాలకు ముడిపడియున్న అనేక భావములు ఉంటాయి. అయితే ఈ భావములన్నియు ఏక, సత్య, సంపూర్ణ అర్థములో భాగమైయున్నవి, ఎందుకంటే అవి లేఖనముల యొక్క అక్షరార్థ భావమునకు తోడ్పడతాయి.

ప్రేరణలోని మానవ పాత్ర మరియు లేఖనము యొక్క ఐక్య అక్షరార్థ భావమును ఉద్ఘాటించుటతో పాటు, ప్రొటెస్టెంట్లు లేఖనము యొక్క స్పష్టతను కూడా ఉద్ఘాటించారు.

## స్పష్టత

లేఖనములను స్పష్టత లేనివిగాను అధికారిక సంఘ అనువాదము యొక్క అవసరత ఉన్నవిగాను చూచుట కంటే, బైబిలు గ్రహింపదగినదని పునరుద్ధరణకర్తలు తర్కించారు. బైబిలు స్పష్టతను గూర్చి ప్రొటెస్టెంట్ సిద్ధాంతమునకు అనేక విషయములు తోడ్పాటునిచ్చాయి.

మొదటి స్థానంలో, విరిగిగా అందుబాటులో ఉండిన సులువుగా మోయగల టైపు ముద్రణ యంత్రములు అనేక బైబిళ్లను అందుబాటులోనికి తెచ్చాయి. మరియు బైబిళ్ళు అందుబాటులో ఉండుట వలన క్రైస్తవులు స్వయంగా బైబిలును చదువుట మరియు లేఖనములు అస్పష్టమైనవి అని కాథలిక్ సంఘము చెప్పిన మాటలు నిజమో కాదో విశ్లేషించుట సాధ్యమయ్యాయి. రెండవ స్థానములో, ధైర్యముగల మార్గదర్శకులు సామాన్య మానవుల భాషలలోనికి లేఖనములను అనువదించుట ఆరంభించారు మరియు లేఖనము యొక్క స్పష్టతను స్వయంగా పరీక్షించుటకు ప్రజలకు అవకాశం లభించింది. మూడవ స్థానంలో, సెన్సస్ లిటరలిస్ మీద పునరుద్ధరణ పెట్టిన దృష్టి పరీక్షించగల మరియు పరిశోధింపబడగల వాటి మీద తమ అనువాదములను నిలుపునట్లు వేదాంతశాస్త్రవేత్తలను పురికొల్పింది. బైబిలులోని అర్థమును తెలుపుటకు వారు ఇక సంఘ అధికారముల మీద ఆధారపడవలసిన అవసరము లేకుండా పోయింది. ఈ విధముగా లేఖనమును పరీక్షించుట కాథలిక్ అభిప్రాయమునకు భిన్నముగా బైబిలు చాలా స్పష్టమైనదనే అవగాహన ప్రజల మధ్య విరివిగా కలిగించింది.

నమ్మకమైన రోమన్ కాథలిక్ వాడైన, లూథర్ ను మరియు పునరుద్ధరణను వ్యతిరేకించిన, ఎరాస్మస్ కూడా ఈ మాటలు వ్రాసాడు:

> ... ఒక నాగలివాడు కూడా లేఖనములను అర్థము చేసుకోగలడు.

బైబిలు యొక్క స్పష్టతను ఉద్ఘాటించుటకు మరియు బైబిలును క్రైస్తవ్యము యొక్క ఆచరణాత్మక అధికారముగా పునఃస్థాపించుటకు ఈ సన్నివేశములు ప్రొటెస్టెంట్లకు ఒక మార్గమును తెరచాయి. ఈ క్రొత్త వాతావరణములో ప్రొటెస్టెంట్లు బైబిలును తాజాగా చదువుతుండగా, కాథలిక్ సంఘము అస్పష్టమైనవని చెప్పిన అనేక ముఖ్యమైన లేఖన భాగములు నిజానికి సులువుగా అర్థము అయ్యేవని స్పష్టమయ్యింది. వారు ఎంత ఎక్కువగా బైబిలు చదివితే, అంత ఎక్కువగా బైబిలు బోధనలు స్పష్టముగా ఉన్నాయని ప్రొటెస్టెంట్ అనువాదకులు కనుగొన్నారు. ఇప్పుడు, పునరుద్ధరణ యొక్క ఆదిమ దశాబ్దాలలో, బైబిలు యొక్క స్పష్టతను గూర్చి ప్రొటెస్టెంట్లు ఎంతో ఆశావాదులైయ్యారు. అదంతా వారికి చాలా సులువైన పనిగా అనిపించింది: బైబిలు చదవండి మరియు దేవుని యొక్క స్పష్టమైన ప్రత్యక్షతను దానికి అనుకూలపరచండి.

కాని ప్రొటెస్టెంట్ ఉద్యమము లేఖనములతో పని చేయుట కొనసాగించింది, ప్రొటెస్టెంట్లు స్వయంగా లేఖనములను గూర్చి మరింత వాస్తవికతలను తెలుసుకున్నారు మరియు వారు బైబిలులో స్పష్టత



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

యొక్క స్థాయిలను గూర్చి మాట్లాడుట మొదలుపెట్టారు. బైబిలులోని కొన్ని భాగముల యొక్క అర్థము ఇతర భాగముల కంటే స్పష్టముగా ఉన్నదను విషయం మరింత తేటయైయ్యింది.

లూథరన్లు ఒక విషయమును, కాల్విన్ వాదులు మరొక దానిని, మరియు జ్విన్లివాదులు ఇంకొక విషయమును నమ్మారని స్పష్టమగుట ద్వారా, బైబిలు యొక్క స్పష్టతను గూర్చి మునుపటి అతి ఆశాజనకమైన అభిప్రాయము మరిన్ని ఉపయోగకరమైన అభిప్రాయములకు దారితీసింది. వాస్తవానికి, ఈ మరింత పరిపక్వత చెందిన ప్రొటెస్టెంట్ అభిప్రాయము మనలను ఆశ్చర్యపరచకూడదు.

అపొస్తులుడైన పేతురు కూడా 2 పేతురు 3:16లో ఈ మాటలు వ్రాస్తూ లేఖనములోని కొన్ని విషయములు మిగతా విషయముల కంటే కఠినమైనవని ఒప్పుకున్నాడు.

> అయితే [పౌలు రచనలలో] వాటిలో కొన్ని సంగతులు గ్రహించుటకు కష్టమైనవి. వీటిని విద్యావిహీనులును, అస్థిరులైనవారును, తక్కిన లేఖనములను అపార్థముచేసినట్లు, తమ స్వకీయ నాశనమునకు అపార్థము చేయుదురు (2 పేతురు 3:16).

పేతురు ఇక్కడ ఎలా వ్రాస్తున్నాడో చూడండి: పౌలు యొక్క రచనలన్ని అర్థము చేసుకొనుటకు సులభమని అతడు చెప్పలేదు; అవన్నీ అర్థము చేసుకొనుటకు కష్టమని కూడా చెప్పలేదు. బదులుగా, పౌలు రచనలలో కొన్ని అర్థము చేసుకొనుటకు కష్టమని చెప్పాడు.

అయితే అప్పుడు, మధ్యకాలిక సంఘమునకు భిన్నముగా, ప్రొటెస్టెంట్ పునరుద్ధరణకర్తలు బైబిలును సంఘ అధికారము కంటే ఎక్కువగా హెచ్చించారు. వారు లేఖనములోని దేవుని ప్రత్యక్షత నుండి వేరుచేయబడలేదని ప్రొటెస్టెంట్లు గ్రహించారు. వారు లేఖనము యొక్క స్పష్టతను ఉద్ఘాటించారు మరియు ఫలితముగా, సంఘ అధికారము కంటే పైగా బైబిలు నిరంకుశమైన అధికారముగా పునఃస్థాపించబడింది.

లేఖనమును గూర్చి ఆదిమ ప్రొటెస్టెంట్ అభిప్రాయమును మనము చూశాము కాబట్టి, ఇప్పుడు ఆదిమ ప్రొటెస్టెంట్లు సంఘ అధికారమును ఎలా చూశారు అను విషయమును చర్చించు స్థితిలో ఉన్నాము.

## సంఘము యొక్క అధికారము

మనము ముందు చూసినట్లుగా, వేదాంతశాస్త్రము యొక్క నిస్సందేహమైన నియమముగా బైబిలును పునఃస్థాపించుటకు పునరుద్ధరణకర్తలు లేఖనము యొక్క ప్రేరణ, అర్థము మరియు స్పష్టతలను గూర్చి వారు కలిగియున్న అభిప్రాయముల మీద ఆధారపడ్డారు. అయినను, ఆదిమ ప్రొటెస్టెంట్లు సంఘ అధికారమును గూర్చిన వేదాంతశాస్త్రమును పూర్తిగా నిరాకరించలేదు అను సత్యమును మనము ఎరిగియుండాలి. భిన్నముగా, సంఘ వేదాంతశాస్త్రమునకు గొప్ప అధికారము ఉన్నదని ప్రొటెస్టెంట్లు నమ్మారు, కాని ఆ అధికారము మాధ్యమికమైనది మరియు లేఖన బోధల మీద ఆధారపడియుంటుందని వక్కాణించారు.

సంఘ అధికారమును గూర్చి ప్రొటెస్టెంట్ అభిప్రాయమును తెలుసుకొనుటకు రెండు దిశలలో చూచుట సహాయపడుతుంది: మొదటిగా, మునుపటి కాలము నుండి ప్రొటెస్టెంట్లు సంఘ అధికారమును



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ఎలా అర్థము చేసుకున్నారు; మరియు రెండవది, సమకాలీన సంఘము యొక్క అధికారమును వారు ఎలా అర్థం చేసుకున్నారు? మొదటిగా మునుపటి కాలము నుండి సంఘము యొక్క అధికారమును ఆదిమ ప్రొటెస్టెంట్లు ఎలా అర్థం చేసుకున్నారో చూద్దాము.

## మునుపటి అధికారములు

మనలో చాలా మందికి ఇది ఊహించుటకు కష్టమైనప్పటికీ, ఆదిమ ప్రొటెస్టెంట్లు సంఘ పితరులు మరియు ఆదిమ సంఘ సభల యొక్క బోధలకు గొప్ప అధికారమును ఇచ్చారు. పునరుద్ధరణకర్తలు ఒక బలిష్టమైన సంఘ సిద్ధాంతమును కలిగియుండిరి. వారి దినములలో క్రైస్తవులు గుర్తించవలసిన అనేక ప్రాముఖ్యమైన సత్యములను పరిశుద్ధాత్మ ఆదిమ సంఘమునకు నేర్పాడని వారు ధృడముగా నమ్మారు.

మునుపటి పాఠంలో మనము చూసినట్లు, పునరుద్ధరణకర్తలు లేఖనము యొక్క అధికారమును గూర్చి సొల స్క్రిప్చర, అనగా "లేఖనము మాత్రమే" అనే శీర్షిక ఆధారంగా మాట్లాడారు. దురదృష్టవశాత్తు, నేటి దినములలో అనేక మంది ఇవాంజెలికల్ విశ్వాసులు సొల స్క్రిప్చర అను ఈ సిద్ధాంతమును అపార్థం చేసుకుంటారు.

బైబిలుకు మినహా మనకు ఏ అధికారమూ ఉండకూడదని సొల స్క్రిప్చర సిద్ధాంతము బోధిస్తున్నట్లు మన దినములలో అనేక మంది ఇవాంజెలికల్ విశ్వాసులు నమ్ముతారు. అయితే పునరుద్ధరణ యొక్క అభిప్రాయము ఇది కాదు, మరియు ఇది సొల స్క్రిప్చర సిద్ధాంతము యొక్క నిజమైన భావము కాదు. బైబిలు మాత్రమే విశ్వాసులకు ఏకైక అధికారమని వారు నమ్మారు కాబట్టి పునరుద్ధరణకర్తలు సొల స్క్రిప్చర ను వక్కాణించలేదు. బదులుగా, బైబిలు మాత్రమే విశ్వాసులకు ఏకైక నిస్సందేహమైన అధికారమైయున్నదని వారి అర్థము. ఇది ఎంత వింతగా వినిపించినప్పటికీ, ప్రొటెస్టెంట్లు సొల స్క్రిప్చర సిద్ధాంతమును పిడివాదముగా సమర్థించుటకు కారణము వారు మిగిలిన అధికారములన్నిటిని రద్దుచేశారని కాదు, కాని వారు ఇతర వేదాంతశాస్త్ర అధికారములను మరి ఉన్నత స్థాయిలో గౌరవించారు.

మన సౌకర్యము కొరకు, వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ అఫ్ ఫెయిత్ మొదటి అధ్యాయము, పదవ పేరాలోని ఈ విషయముల యొక్క సారంశమును చూచుట ఉపయోగపడుతుంది:

> మతము యొక్క వివాదములన్ని నిర్థారించబడగల, మరియు సభల యొక్క శాసనములన్ని, పురాతన రచయితల యొక్క అభిప్రాయములు, పురుషుల సిద్ధాంతములు, మరియు రహస్య ఆత్మలు పరీక్షించబడగల, మరియు మనము ఆధారపడగల తీర్పుల నిచ్చు ఉన్నతమైన న్యాయాధిపతి లేఖనము మాట్లాడుతున్న పరిశుద్ధాత్మ తప్ప మరి ఎవరును లేరు.

లేఖనములలో మాట్లాడుతున్న పరిశుద్ధాత్మ "మతము యొక్క వివాదములన్ని నిర్థారించగల ఉన్నత న్యాయాధిపతి" అని ఈ పేరా బలముగా ఉద్ఘాటిస్తుంది. మరొక మాటలో, సంఘము యొక్క తీర్పులన్నియు లేఖనముల ఆధారముగా ఇవ్వవలయును. కాని ఇక్కడ భాషను గమనించండి. బైబిలులో మాట్లాడుచున్న పరిశుద్ధాత్మ "ఉన్నత న్యాయాధిపతి"యైయున్నాడు. ఇప్పుడు, ఒకరు ఉన్నత న్యాయాధిపతి అయ్యున్నట్లయితే, ఉన్నతమైనవారు కాని ఇతర న్యాయాధిపతులు కూడా ఉన్నారని అర్థమే కదా. వాస్తవానికి, ఈ భాగములో ఈ కన్ఫెషన్ ఇంకా అనేక అధికారములను



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

ప్రస్తావిస్తుంది. వీటిలో ముఖ్యమైనవిగా అది సభలు, పురాతన రచయితలను (లేక సంఘ పితరులను) ప్రస్తావిస్తుంది; సంఘములోని నేటి మరియు మునుపటి ప్రజల యొక్క బోధలను సంబోధిస్తూ, మనుష్యుల సిద్ధాంతములను; మరియు ఒక విషయమును గూర్చిన అంతరంగ నిర్ధారణ లేక భావనను సంబోధిస్తూ రహస్య ఆత్మలను ప్రస్తావిస్తుంది. వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ ఈ అధికారములను ఒప్పుకున్నది, కాని వాటికి మాధ్యమిక స్థానమును, అనగా లేఖనము యొక్క నిరంకుశ అధికారమునకు క్రింద అధికారమును ఇచ్చింది.

ఇప్పుడు కాథలిక్ వేదాంతశాస్త్రవేత్తలు చాలా సార్లు సంఘ అధికారమును తిరస్కరిస్తారను నిందను పునరుద్ధరణకర్తల మీద వేశారు, కాని పునరుద్ధరణకర్తలు తమ సోల స్క్రిప్చుర సిద్ధాంతముతో చేసినట్లే మునుపటి కాలమును తిరస్కరించకుండా జాగ్రత్తపడ్డారు.

మొదటి స్థానంలో, ఆదిమ ప్రొటెస్టెంట్లు అట్టి అభిప్రాయములను ఆదిమ సంఘ పితరులను ప్రస్తావిస్తూ సమర్థించారు. వాస్తవానికి, కెల్విన్ వ్రాసిన ఇన్స్టిట్యూట్స్ అఫ్ ది క్రిస్టియన్ రిలీజియన్ ఇరవై కంటే ఎక్కువ సార్లు పునర్విమర్శ చేయబడింది, మరియు వాటిలో కెల్విన్ ఆదిమ సంఘ పితరులతో మరి ఎక్కువ సంభాషించాడని మనము కనుగొనవచ్చు. రెండవ స్థానంలో, కెల్విన్ వ్రాసిన ఇన్స్టిట్యూట్స్ అఫ్ ది క్రిస్టియన్ రిలీజియన్ లోని ఒక భాగము సంఘ సభల యొక్క అధికారమును గూర్చి అతడు కలిగియున్న అభిప్రాయమును స్పష్టముగా బయలుపరుస్తుంది.

ఇన్స్టిట్యూట్స్ యొక్క నాలుగవ పుస్తకములో కెల్విన్ మాటలను వినండి:

> **సభలన్నిటిని నిషేధించాలని లేక అందరి క్రియలను కొట్టివేయబడాలని, మరియు (ఒక నానాడు వలె) ఒక దెబ్బలో కొట్టిపారెయ్యాలని ఇక్కడ నేను వాదించుటలేదు. "కాని," "సభలు నిర్ణయించిన దానిని అంగీకరించు లేక తిరస్కరించు హక్కు ప్రతి వ్యక్తికి ఉండునట్లు నీవు ప్రతిదాని విలువను తగ్గించు," అని అంటావు. అలా కానే కాదు! కాని ఒక సభ యొక్క నిర్ణయము ముందుకు తేబడిన ప్రతిసారి, పురుషుల వలె ఆ సభ ఎప్పుడు జరిగింది, సమస్య ఏమిటి, ఏ ఉద్దేశముతో జరిగింది, మరియు అక్కడ ఎలాంటి వారు పాలుపంచుకున్నారు అనే విషయములను నేను జాగ్రత్తగా పరిశీలించాలి; తరువాత లేఖన ఆధారముగా ఆ విషయములను పరీక్షించాలి — మరియు దానిని సభ యొక్క నిర్వచనము అధికారము కలిగినదిగా మరియు ఒక ఉపయోగకరమైన తీర్పుగా ఉండునట్లుగా చేయాలి. అయినను, నేను ప్రస్తావించిన పరీక్షకు ఆటంకం కలిగించవద్దు.**

కెల్విన్ యొక్క మాటలలో అనేక ముఖ్యమైన ఆలోచనలు ఇక్కడ కనిపిస్తాయి: మొదటిగా, సంఘము యొక్క సభలను చారిత్రికముగా అర్థము చేసుకోవాలని అతడు చెప్పాడు. అవి కాలపరిమితి లేని, దేవుని యొద్ద నుండి స్వయంగా వచ్చిన సూటైన ప్రత్యక్షత కాదు. పునరుజ్జీవనోద్యమము యొక్క అనువాద పద్ధతులను — అక్షరార్థ చారిత్రిక భావము మీద దృష్టి — సంఘ సభల కొరకు ఉపయోగించాలి. విశ్వాసులు "సభ ఎప్పుడు జరిగింది, సమస్య ఏమిటి, ఏ ఉద్దేశముతో జరిగింది, మరియు అక్కడ ఎలాంటి వారు పాలుపంచుకున్నారు అను విషయమును గూర్చి ఆలోచించాలి."

రెండవదిగా, సంఘు సిద్ధాంతములు లేఖనము యొక్క వెలుగులో విశ్లేషించబడాలని కెల్విన్ కోరునట్లు సౌల స్క్రిప్చుర సిద్ధాంతము నడిపించినట్లు చూచుట ఆశ్చర్యమును కలిగించదు. ఇక్కడ అతడు చెబుతున్నట్లు "లేఖనము యొక్క నియమము"ను అన్వయించాలి.

మరియు మూడవదిగా, మరియు అతి ముఖ్యముగా మన ఉద్దేశముల కొరకు, మునుపటి కాలములోని సిద్ధాంతములను ఒక "తాత్కాలిక తీర్పు"గా పరిగణించాలని కెల్విన్ కోరాడు. అంటే అర్థము, చాలా కాలముగా నిలిచియున్న సంఘము యొక్క పురాతన ఆవిష్కరణములను తాత్కాలిక లేక ఆదిమ తీర్పులుగా అంగీకరించాలి; శ్రద్ధగల బైబిలు వ్యాఖ్యానము వాటిని తప్పు అని నిరూపించు వరకు వారి యొక్క బోధలను మనము అంగీకరించాలి.

కెల్విన్ యొక్క ప్రణాళిక ఆయన దినములలోని అత్యంత విప్లవాత్మకమైన ప్రొటెస్టెంట్లు మినహా అందరి జ్ఞానమును ప్రతిబింబిస్తుంది. ఆదిమ సంఘ పితరులకు మరియు సంఘ విశ్వాస ప్రమాణములకు ఇవ్వవలసిన అధికారమును ఎక్కువ మంది ప్రొటెస్టెంట్లు అర్థం చేసుకున్నారు. వారు మునుపటి కాలములోని సంఘ అధికారమును తాత్కాలికముగా అంగీకరించారు, కాని దానిని లేఖనము యొక్క ఆధిపత్యము దృష్ట్యా విశ్లేషించుటకు సమర్పణ కలిగియుండిరి.

మునుపటి సంఘ అధికారమును గూర్చి ఆదిమ ప్రొటెస్టెంట్ అభిప్రాయమును చూశాము కాబట్టి, ఇప్పుడు ప్రొటెస్టెంట్లు తమ సొంత సమకాలీన రచనల యొక్క అధికారమును ఎలా అర్థము చేసుకున్నారో చూద్దాము. సమకాలీన వేదాంతశాస్త్ర సమస్యలకు జవాబునిచ్చుటకు తమకు తాము మరియు ఇతరులకు వారు ఏ విధమైన అధికారమును ఇచ్చారు?

## సమకాలీన ప్రొటెస్టెంట్ అధికారములు

మీకు జ్ఞాపకమున్నట్లయితే, మధ్యకాలిక కాథలిక్ సంఘము జీవించు వేదాంతశాస్త్ర అధికారముల యొక్క విశాలమైన వ్యవస్థను అభివృద్ధి చేసింది మరియు అది ఒక సర్వజ్ఞుడైన పోప్ యొక్క ఆరంభమునకు దారి తీసింది. ప్రొటెస్టెంట్ పునరుద్ధరణ అనేది చాలా వరకు ఈ సంఘ అధికారమునకు తిరస్కరణగా పుట్టింది. కేవలం లేఖనము యొక్క అధికారము మాత్రమే నిస్సందేహమైనదిగా అంగీకరించబడవలసియుండెను. పోప్, సంఘు సభలు, మరియు ఇతర సంఘ అధికారములు పొరబడదగినవి మరియు తప్పిదములు చేయదగినవి.

ఇప్పుడు, సంఘములో తగిన రీతిలో అభిషేకించబడిన బోధకులను ప్రొటెస్టెంట్లు బహుగా గౌరవించారని మనము అర్థము చేసుకొనుట చాలా అవసరమైయున్నది. పునరుద్ధరణ వేదాంతశాస్త్రమును మరింత అభివృద్ధి చేసిన సంఘములోని వ్యక్తిగత పండితులు లేక పైద్యులు గొప్ప గుర్తింపుకు పాత్రులైయున్నారు. వాస్తవానికి, ఇంచుమించు అన్ని డినామినేషన్లకు చెందిన ప్రొటెస్టెంట్లు తమ సొంత ఒప్పుకోలులను, క్రైస్తవ హితోపదేశములను మరియు విశ్వాస ప్రమాణములను సృష్టించారు మరియు అవి సంఘములో మాధ్యమిక అధికారములుగా గుర్తించబడినవి.

ఆదిమ ప్రొటెస్టెంట్లకు సరిగా అభిషేకించబడిన సమకాలీన వేదాంతశాస్త్రవేత్తల పట్ల ఉన్నతమైన గౌరవము ఉండినది, ఎందుకంటే సంఘములో దేవుడు నియమించిన అధికారములను క్రీస్తు అనుచరులు గౌరవించాలని లేఖనములు బోధించాయని వారు నమ్మారు.

ఈ విషయమును గూర్చి అనేక లేఖనములు బోధిస్తాయి కాని, తీతు 2:1, 15లో పౌలు తీతుకు ఇచ్చిన హెచ్చరికను ఒకసారి చూడండి: అక్కడ ఇలా వ్రాయబడియున్నది:



వీడియోలు, అధ్యయన మార్గదర్శిలు, మరియు ఇతర నిధుల కొరకు థర్డ్ మిలీనియం మినిస్ట్రీస్ ను thirdmill.org నందు సందర్శించండి.

> నీవు హితబోధకనుకూలమైన సంగతులను బోధించుము . . . వీటినిగూర్చి బోధించుచు, హెచ్చరించుచు సంపూర్ణాధికారముతో దుర్బోధను ఖండించుచునుండుము. నిన్నెవనిని తృణీకరింపనీయకుము (తీతు 2:1, 15).

క్రీస్తు అనుచరులు వీలైనంతవరకు సరిగా నియుక్తిచేయబడిన సంఘ నాయకులకు లోబడి ఉండాలని ఇలాంటి అనేక లేఖన భాగములు బోధించాయని ఆదిమ ప్రొటెస్టెంట్లు గుర్తించారు. క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించుట అనేది అట్టి అధికార కట్టడలు లేకుండా వ్యక్తులు లేక గుంపుల యొక్క బాధ్యత కాదు.

బైబిలు మరియు సంఘ అధికారము మధ్య ఉన్న ఈ సమతుల్యతను పునరుద్ధరణ సమూహాలలో తరచుగా పునరావృత్తము చేయబడిన ఒక పాత నినాదములో క్రోడీకరించవచ్చు. "పునరుద్ధరణ సంఘము ఎల్లప్పుడు పునరుద్ధరణ చెందుతూ ఉంటుంది," లేక ల్యాటిన్ భాషలో ఇది ఈ విధంగా చెప్పబడింది సెంపెర్ రెఫోర్మండ: "ఎల్లప్పుడు పునరుద్ధరణ చెందుతున్నది." సంఘ అధికారములు ఎంత ప్రాముఖ్యమైనవైయున్నప్పటికీ, వాటిని ఎల్లప్పుడు లేఖనము ఆధారముగా పరీక్షించవలెనని సంఘము యొక్క పునరుద్ధరణ శాఖ పూర్తిగా గుర్తించిందని ఈ నినాదములు సూచిస్తున్నాయి.

ఇప్పటి వరకు మనము మధ్యకాలిక సంఘము మరియు ఆదిమ పునరుద్ధరణను చూశాము కాబట్టి, ఇప్పుడు ఈ పాఠం యొక్క మూడవ అంశమును చూచుటకు మనము సిద్ధంగా ఉన్నాము: సమకాలీన ప్రొటెస్టెంట్లు ఈ విషయములను ఏ విధంగా చూడాలి? నేటి దినములలో మనము లేఖనము యొక్క అధికారమును మరియు సంఘము యొక్క అధికారమును ఎందుకు నమ్మాలి?

## సమకాలీన ప్రొటెస్టెంట్ వాదము

మొదటిగా లేఖనము పట్ల మనము కలిగియుండవలసిన పలు రకముల దృక్పథములను చర్చిస్తూ, మరియు రెండవదిగా నేటి దినములలో సంఘ అధికారము పట్ల మనము కలిగియుండవలసిన ముఖ్యమైన దృష్టి కోణాలను సూచిస్తూ ఈ ప్రశ్నలకు జవాబిద్దాము. మొదట లేఖనము యొక్క సిద్ధాంతమును చూద్దాము.

### లేఖనము యొక్క అధికారము

ఈ పాఠంలో మనము ఎదుర్కొన్న మూడు విషయములను పరిశీలిస్తూ లేఖనమును గూర్చిన సమకాలీన అభిప్రాయములను మనము వివరించుదాము: లేఖనముల యొక్క ప్రేరణ, లేఖనము యొక్క అర్థము మరియు లేఖనము యొక్క స్పష్టత. నేటి దినములలో ఈ విషయములను గూర్చిన పలు వేర్వేరు అభిప్రాయములు పునరుద్ధరణ సాంప్రదాయమును పాటించుచున్నట్లు దావా చేస్తాయి. లేఖనము యొక్క ప్రేరణను గూర్చిన ఆధునిక దృష్టికోణాలతో ఆరంభించి ఈ అభిప్రాయములను మనము చూద్దాము మరియు వాటి విలువను లెక్కించుదాము.

## ప్రేరణ

నేడు తమను తాము ప్రొటెస్టెంట్ అని పిలచుకొను ప్రతి ఒక్కరు లేఖనము దేవుని ద్వారా ప్రేరేపించబడినది అని కనీసం కొంత వరకైనా నమ్ముచున్నట్లు చెబుతారు. అయినను, నేటి కాలములో పునరుద్ధరణ ప్రేరణ సిద్ధాంతమును ఎలా రూపొందించాలి అను విషయమును గూర్చి చాలా సందిగ్ధత ఉన్నది.

సమకాలీన ప్రొటెస్టెంట్ల మధ్యలో కనీసం మూడు ప్రేరణ అభిప్రాయములు ప్రచలితమైనవైయున్నవి. వర్ణమాల యొక్క ఒక కోణములో ఉన్న అభిప్రాయమును "కాల్పనిక ప్రేరణ" అని పిలుస్తారు; వర్ణమాలలో మరొక వైపు ఇదే విధమైన మరొక తీవ్ర అభిప్రాయము ఉన్నది, దానిని "యాంత్రిక ప్రేరణ" అంటారు. ఈ రెండు తీవ్ర అభిప్రాయముల మధ్య ఉన్న దృక్పథము "ఇంద్రియ ప్రేరణ" అని పిలువబడుతుంది. ఈ మూడింటిని క్లుప్తంగా చూద్దాము.

కాల్పనిక ప్రేరణను ఉదారవాద ప్రొటెస్టెంట్లు ఎక్కువగా ప్రతిపాదిస్తారు. ఈ అభిప్రాయము ప్రకారం, బైబిలు కాల్పనిక భావములో ప్రేరేపించబడింది, మరియు షేక్స్పియర్, రేమ్బ్రాండ్, లేక బాచ్ వంటివారిని గూర్చి మనము మాట్లాడు విధముగా "ప్రేరేపించబడింది." దేవుడు బైబిలు రచయితలను ప్రోత్సహించాడుగాని, ఆయన వారి రచనల మీద పూర్తి అధికారము కలిగియుండలేదు. ఈ అభిప్రాయము ప్రకారం, లేఖనములు కేవలం మానవుల తలంపులు మాత్రమే అయ్యున్నాయి. కాబట్టి లేఖనములు పొరపాటుపడదగినవి మరియు సంఘము మీద సంపూర్ణ అధికారమును కలిగియుండలేవు. ఇప్పుడు, పునరుద్ధరణ యొక్క ఆత్మలో కొనసాగాలని ఆశించువారు ప్రేరణను గూర్చి ఇట్టి దృక్పథములను తిరస్కరించాలని చెప్పవలసిన పని లేదు; బైబిలు యొక్క ఆధారయోగ్యత మరియు అత్యుత్తమ అధికారమును తిరస్కరించుట ద్వారా ఇది సోల స్క్రిప్చుర పట్ల కేంద్రీయ ప్రొటెస్టెంట్ సమర్పణను విడిచిపెడుతుంది.

వర్ణమాల యొక్క రెండవ కోణంలో యాంత్రిక ప్రేరణ ఉంది, లేక కొన్నిసార్లు ఇది "చెప్పి వ్రాయించబడిన ప్రేరణ" అని పిలువబడుతుంది. ఎంతో కొంత వరకు, లేఖనములు వ్రాయుచుండగా బైబిలు రచయితలు నిష్క్రియులుగా ఉండిరని ఈ దృక్పథము తెలియజేస్తుంది. ఈ అభిప్రాయము ప్రకారం, దేవుడు స్వయంగా బైబిలుకు రచయితగా ఉన్నాడు, మరియు మానవ రచయితలు ఆయనకు కేవలం విధేయులైన రాయసగాండ్రుగా మాత్రమే పని చేశారు. మొత్తానికి, ప్రేరణను గూర్చిన ఈ అభిప్రాయము కూడా సోల స్క్రిప్చుర అనే పునరుద్ధరణ నియమము నుండి దూరము చేస్తుంది ఎందుకంటే అది మానవ రచయితల యొక్క చారిత్రిక సందర్భమును మరియు వాస్తవిక అర్థము యొక్క ప్రాముఖ్యతను తిరస్కరిస్తుంది. పునరుద్ధరణకర్తలు జాగ్రత్తగా గుర్తించినట్లు, లేఖనము యొక్క అక్షరార్థ భావము యొక్క విలువను తిరస్కరించినప్పుడు, లేఖనము యొక్క ప్రయోగాత్మక అధికారము ఆటంకపరచబడుతుంది. మరియు బైబిలు యొక్క అర్థమును ఇక గుర్తించలేరు మరియు దానిని అనుసరించలేరు. బైబిలులోనికి మన సొంత ఆలోచనలను చదువునట్లు మనము బలవంతముచేయబడతాము. మరియు ఫలితంగా, వేదాంతశాస్త్రములో బైబిలు మాత్రమే మన అత్యున్నత అధికారముగా పరిగణించబడదు.

ప్రేరణ యొక్క సంపూర్ణ ఇంద్రియ స్వభావమును పునరుద్ఘాటించుట ద్వారా సమకాలీన పునరుద్ధరణ వేదాంతశాస్త్రము రెండు తీవ్రతలైన కాల్పనిక ప్రేరణ మరియు యాంత్రిక ప్రేరణలను నివారించాలి. వ్రాయునట్లు దేవుడు బైబిలు రచయితలను ప్రేరేపించాడు, మరియు వారి రచనలను

పర్యవేక్షించాడు తద్వారా వారు అధికారికముగాను మరియు తప్పిదములు లేనివిగాను వ్రాసారు. కాని ఆయన వారి యొక్క వ్యక్తిగత ఆలోచనలను, వారి ప్రేరేపణలను, వారి భావనలను లేక వారి వేదాంతశాస్త్రమును దాటవేయలేదు. భిన్నముగా, ప్రేరణ యొక్క మానవ మరియు దైవిక కోణములు ఒకదానికొకటి వ్యతిరేకముగా లేవు. బదులుగా, బైబిలు అంతయు దేవుని యొక్క అసీమిత సత్యములను ఉన్నతమైన మానవ సాంస్కృతిక వాక్యభాగములుగా ప్రస్తుతిపరుస్తాయి. బైబిలు బోధనలన్నియు అన్ని కాలముల కొరకు ప్రామాణికమైనవైయున్నవి, కాని వాటి బోధనలు కొన్ని పరిస్థితుల యొక్క సందర్భాలతో ముడిపడియున్నాయి. ఇంద్రియ ప్రేరణ అను పునరుద్ధరణ అభిప్రాయము బైబిలు యొక్క మానవ మరియు దైవిక, చారిత్రిక మరియు సర్వోత్కృష్టమైన గుణములను వక్కాణిస్తుంది. మరియు ఈ విధముగా, పునరుద్ధరణ సిద్ధాంతమైన సొల స్క్రిప్చుర ను కొనసాగించవచ్చు.

నిస్సందేహముగా, బైబిలు ప్రేరణను గూర్చి ప్రొటెస్టెంట్లు ఆలోచించు మూడు ముఖ్యమైన విధానములలో, నేటి దినములలో పునరుద్ధరణను ప్రచురపరచాలని ఆశించువారు, ఇంద్రియ ప్రేరణ సిద్ధాంతము ప్రొటెస్టెంట్ పునరుద్ధరణకు దారితీసిన మరియు నడిపించిన నియమాలను అనుసరిస్తుందని గుర్తిస్తారు.

ప్రేరణ యొక్క ఇంద్రియ స్వభావమును వక్కాణించుటతో పాటు, ఆధునిక వేదాంతశాస్త్రవేత్తలు పునరుద్ధరణ సంప్రదాయమును అనుసరించి లేఖన అర్థము యొక్క స్వభావమును కూడా సరైన విధములో విశ్లేషించాలి.

## అర్థము

మరొక సారి, ఈ విషయములో కూడా పునరుద్ధరణ ఆలోచనకు ప్రతినిధిగా కొన్ని స్థానముల వర్ణమాల ప్రతిపాదించబడింది, కాని అన్ని వికల్పములు పునరుద్ధరణ ఆశయాలను ప్రోద్బలపరచవు. వర్ణమాల యొక్క ఒక కోణములో ఉన్న అభిప్రాయమును "సమకాలీన బహుసంయోజకము" అని పిలుస్తారు మరియు మరొక కోణములో ఉన్న అభిప్రాయమును "సులువైన ఏకసంయోజకము" అని పిలుస్తారు మరియు మధ్యలో ఉన్న అభిప్రాయమును "బహుముఖ ఏకసంయోజకము" అని పిలుస్తారు. మొదట సమకాలీన బహుసంయోజకమును చూద్దాము.

ఈ మధ్య దశాబ్దములలో, కొంత మంది పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలు లేఖనములకు అనేక అర్థములు ఉన్నాయని నమ్మారని విశ్వసిస్తూ బైబిలు భాగముల యొక్క బహుసంయోజకమును గూర్చి మాట్లాడారు. "సాంప్రదాయిక బహుసంయోజకము" బైబిలు యొక్క దైవిక మూలముల కారణంగా పలు అర్థములను ఉద్ఘాటించగా, "సమకాలీన బహుసంయోజకము" మానవ భాషలోని అస్పష్టతల మీద ఆధారపడియున్నది.

ప్రభావికంగా, బైబిలు వాక్య భాగములు ఖాళీ పాత్రలని మరియు అనువాదకులు దానిలో అర్థమును నింపుతారని "సమకాలీన బహుసంయోజకము" బోధిస్తుంది. స్పష్టముగా ఉండుటకు, ఒక పాత్రకు ఒక ఆకారము ఉంటుంది కాబట్టి, బైబిలు భాగములలోని వ్యాకరణము కొన్ని సామాన్య అర్థ ప్రమాణములను స్థాపిస్తుంది. అయినను, ఈ ప్రమాణములలో, ప్రత్యేక అర్థమును బైబిలు అనువాదకులు అందిస్తారు.

దీని ఆధారంగా, పునరుద్ధరణ ఉద్ఘాటించిన ఒక ముఖ్యమైన సామాన్యతయైన సెన్సస్ లిటరలిస్ ను మనం తిరస్కరించాలని వాదించబడింది. బదులుగా, లేఖన భాగములపై మనము మన సొంత అనువాదములను దారపోయాలని, మరియు లేఖనము యొక్క వాస్తవిక లేక అక్షరార్థ అర్థమునకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇవ్వనవసరము లేదని కూడా వాదించబడింది. కాని ఈ బహుసంయోజక అభిప్రాయమును మనము తిరస్కరించాలి ఎందుకంటే ఇది లేఖనము యొక్క అధికారమును శూన్యము చేస్తుంది. తమ సొంత ఆలోచనలను లేఖనముకు ఇచ్చు హక్కును ఇది మానవ అనువాదకులకు ఇస్తుంది.

వర్ణమాల యొక్క మరొక కోణములో ఉన్న అభిప్రాయమును మనము "సులువైన ఏకసంయోజకము" అని పిలుస్తాము. ఈ అభిప్రాయము ప్రతి లేఖన భాగమునకు ఒకే అర్థము ఉన్నదని సరిగానే ఒప్పుకొంటుంది కాని, ఆ ఒక్క అర్థము క్లిష్టమైనదైయుంటుందను విషయమును తప్పుగా వ్యతిరేకిస్తుంది. ఉదాహరణకు యోహాను 3:16 చూడండి:

> దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16).

సులువైన ఏకసంయోజకమును మదిలో కలిగియున్న క్రైస్తవుడు ఈ విధముగా చెప్పవచ్చు: "ఈ వచనము చాలా సులువైనది; క్రీస్తును మనము నమ్మాలని యోహాను 3:16 మనకు చెబుతుంది."

ఇప్పుడు, ఈ సారాంశము నిజమైనదేగాని, ఈ వచనము దీని కంటే చాలా ఎక్కువ విషయాలను చెబుతుంది. ఇది స్పష్టముగా దేవుని ప్రేమను గూర్చి; నరావతారమును గూర్చి, క్రీస్తు యొక్క మరణ పునరుత్థానములను గూర్చి; లోకమును గూర్చి, నిత్య శిక్ష మరియు నిత్య జీవమును గూర్చి కూడా మాట్లాడుతుంది. మరియు, లేఖన సిద్ధాంతములు పలు పరస్పరతల యొక్క వలయములను సృష్టిస్తాయి కాబట్టి, ఇతర లేఖన భాగము సూటిగా మాట్లాడు అన్ని రకముల అంశములను గూర్చి ఈ వచనము గోప్యముగా మాట్లాడుతుంది. కాబట్టి, ఈ విధంగా, యోహాను 3:16, ఒకే అర్థమును కలిగియున్నది, కాని ఆ అర్థము మన సారంశములన్నిటి కంటే ఉన్నతమైనదిగా ఉన్నది.

లేఖనము యొక్క అర్థము ఇంత క్లిష్టమైనది మరియు అది మన అనువాదములన్నిటిని మించినది అని మనము చూడలేకపోయినప్పుడు, మనము ఒక గంభీరమైన అపాయమును ఎదుర్కొంటాము — బైబిలు యొక్క మన అనువాదమును స్వయాన బైబిలుకు దగ్గరగా ఉన్నదని గుర్తించు అపాయము. మన అనువాదము స్వయాన బైబిలు యొక్క అధికారమును ఎదురిస్తుంది మరియు మనము సొల స్క్రిప్చుర ను అనగా బైబిలు ఎల్లప్పుడు మన అనువాదములకు పైగా నిలబడుతుంది అనే నమ్మకమును తిరస్కరిస్తాము.

వర్ణమాల యొక్క మధ్యలో "క్లిష్టమైన ఏకసంయోజకము" ఉన్నది, మరియు ఇది ఆదిమ పునరుద్ధరణ అభిప్రాయములకు అనుగుణంగా ఉన్నది. వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ అఫ్ ఫెయిత్ మొదటి అధ్యాయం 9వ పేరాలో "క్లిష్టమైన ఏకసంయోజకము"ను ఈ విధంగా వివరిస్తుంది:

> ఒక లేఖన భాగము యొక్క నిజమైన మరియు సంపూర్ణమైన భావనను గూర్చి ఒక ప్రశ్న తలెత్తినప్పుడు (అనేకము కాక, ఒకటి), దానిని మరింత స్పష్టముగా మాట్లాడబడిన ఇతర స్థానముల ఆధారంగా వెదకాలి మరియు తెలుసుకోవాలి.

ఈ అభిప్రాయము ప్రకారము, ప్రతి వాక్య భాగమునకు ఒక అర్థము ఉన్నది, కాని ఈ ఒక్క అర్థము క్లిష్టమైనదిగాను బహుముఖముగాను ఉన్నది, మరియు లేఖన బోధన అంతటి నుండి స్థాపించబడిన పలు పరస్పరతల వలయము ద్వారా బయలుపరచబడినది.

పునరుద్ధరణ ఆలోచన అయిన ఈ క్లిష్టమైన ఏకసంయోజకమును మనము ఉద్ఘాటించవలసియున్నది ఎందుకంటే మనము అర్థమునిస్తామని వేచియుండుటకు బదులుగా బైబిలు అధికారిక అర్థమునిస్తుందని అది ఉద్ఘటిస్తుంది. కాని లేఖనములను బైబిలు యొక్క మన సారంశముల స్థాయికి దిగజార్చకుండా అది జాగ్రత్తపడుతుంది. లేఖన భాగమును అనువదించుటకు మనము చేయు ఉత్తమమైన ప్రయత్నములకు పైన ప్రతి లేఖన వాక్య భాగము అధికారికముగా ఉన్నది. ఈ “బహుముఖ ఏకసంయోజకము” అను అభిప్రాయము లేఖనము యొక్క అర్థమును ఉపయోగించు ఒక విధానమును అందిస్తుంది మరియు అది నేడు పునరుద్ధరణ వేదాంతశాస్త్రమును వ్యాప్తి చేయుటలో మనకు సహాయపడుతుంది.

ఇప్పుడు మనము బైబిలు స్పష్టతను గూర్చి ఆధునిక పునరుద్ధరణ అభిప్రాయములను గూర్చి మాట్లాడుటకు సిద్ధంగా ఉన్నాము.

## స్పష్టత

మరొక సారి వర్ణమాలలోని మూడు బిందువుల ఆధారంగా మాట్లాడుట మనకు ఉపయోగకరముగా ఉంటుంది. ఒక వైపు, సంపూర్ణ అస్పష్టత పట్ల సమకాలీన ధోరణులను మనము ఎదుర్కొంటాము; మరొక వైపు మనము సంపూర్ణ స్పష్టత పట్ల సమకాలీన ధోరణులను ఎదుర్కొంటాము; కాని వీటి మధ్యలో స్పష్టతల స్థాయిలు అనే పునరుద్ధరణ సిద్ధాంతము ఉన్నది.

ఇంచుమించు బైబిలు అంతయు కూడా అస్పష్టముగాను లేక మన నుండి మరుగైనదిగాను ఉన్నదని నేడు కూడా ప్రొటెస్టెంట్లు భావిస్తారని కనుగొనటం కష్టము కాదు. చాలా సార్లు, డికన్స్ట్రక్షన్ మరియు పోస్ట్-మోడరన్ వ్యాఖ్యాన ఆత్మతో, వారు లేఖనములను అస్పష్టమైనవిగా పరిగణిస్తారు ఎందుకంటే వారు ఇతర సాహిత్యములను గూర్చి ఆలోచన చేయునట్లే బైబిలు కూడా స్వయం-ఖండితముగాను మరియు స్వయం-పరాజితముగాను ఉన్నదని వారు నమ్ముతారు. వారి ఆలోచన ప్రకారం, బైబిలు అనువాదము యొక్క చరిత్ర అనేక అనువాద సమస్యలను బయలుపరచింది కాబట్టి నేడు బైబిలును మనము ఎలా అర్థము చేసుకోవాలో నిర్ధారించుట ఇంచుమించు అసాధ్యమవుతుంది.

అన్ని సరియైన మానవ సంభాషణలతో జరుగునట్లే, బైబిలు ప్రత్యక్షత యొక్క కొన్ని కోణములలో అస్పష్టతఉండుట అనేది నిజమేగాని, అన్ని విషయములలోను బైబిలు అస్పష్టమైనదని చెప్పుట మాత్రం సమంజసం కాదు. బైబిలులో స్పష్టముగా ఉన్నది చాలా ఉన్నది. ఈ అభిప్రాయము లేఖనముల యొక్క స్పష్టతను గూర్చి పునరుద్ధరణ నమ్మకమును ప్రతిబింబించదు. నేడు కూడా మనము పునరుద్ధరణ యొక్క ఆత్మలో కొనసాగాలని ఆశపడితే, బైబిలు అస్పష్టతలను గూర్చి ఇట్టి అతిశయోక్త అభిప్రాయములను మనము తిరస్కరించాలి.

వర్ణమాల యొక్క మరొక వైపున, లేఖనములన్నియు ఎంత స్పష్టముగా ఉన్నాయంటే అవి చాలా త్వరగాను మరియు సుళువుగాను అర్థము చేసుకోబడగలవని కొందరు ప్రొటెస్టెంట్లు నమ్ముతారు. చాలా సార్లు, ఇట్టి అభిప్రాయములను హత్తుకొనువారు బైబిలును గూర్చిన ఈ సరళ అభిప్రాయమును పట్టుకొనియుండగలరు ఎందుకంటే వారి ఇరుకైన క్రైస్తవ సమాజముల నుండి రాని అనువాదములను వారు ఊరకనే తోసిపుచ్చేస్తారు.

లేఖనముల యొక్క స్పష్టతను అతిశయోక్తిగా చెప్పుట నేడు అనేకమంది పునరుద్ధరణకర్తలు ఎదుర్కొనుచున్న గొప్ప శోధనయైయున్నది. లేఖనములను ఆధునిక సంశయవాదము మరియు క్రూరవాదము యొక్క ఊబిలో నుండి దూరముగా ఉంచాలని మనము తాపత్రయపడుతుంటాము. కాని ఈ విధంగా లేఖనము యొక్క స్పష్టతను అతి సరళము చేయుట లేఖనము యొక్క స్పష్టత మీద పునరుద్ధరణ దృక్కోణమును ప్రతిబింబించదు. మనము ముందు చూసినట్లు, బైబిలులోని కొన్ని భాగములు అర్థము చేసుకొనుటకు చాలా కష్టము, లేక అసాధ్యము అని ఆదిమ పునరుద్ధరణకర్తలు ఒప్పుకున్నారు.

లేఖనము యొక్క స్పష్టతను గూర్చిన వర్ణమాల మధ్యలో స్పష్టత యొక్క స్థాయిలను గుర్తించు ఒక స్థానము ఉన్నది. ఈ స్థానమును వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ అఫ్ ఫెయిత్ మొదటి అధ్యాయము ఏడవ పేరా హత్తుకొన్నది:

> లేఖనములలోని అన్ని విషయములు కూడా ఒకే విధముగా సరళమైనవి కావు, అలాగే స్పష్టమైనవి కూడా కావు; అయితే రక్షణ కొరకు తెలుసుకొనవలసిన, నమ్మవలసిన, మరియు గమనించవలసిన విషయములు మాత్రం, లేఖనము యొక్క ఏదో ఒక భాగములో చాలా స్పష్టముగా తెలియజేయబడినవి మరియు విప్పబడినవి కాబట్టి, విద్యావంతులు మాత్రమే గాక, విద్యలేనివారు కూడా, కొన్ని సామాన్యమైన మార్గములలో వాటిని గూర్చి గొప్ప అవగాహనను పొందగలరు.

రక్షణకు అవసరమైనవి ఏదో ఒక చోట స్పష్టముగా ఉన్నాయని, కాని లేఖనములో ఇతర భాగములు అదే విధమైన సరళత కలిగి లేవని కూడా కన్ఫెషన్ ఒప్పుకొనుచున్నదని గమనించండి. మరొక మాటలో, బైబిలు పూర్తిగా స్పష్టమైనది కాదు లేక పూర్తిగా అస్పష్టమైనది కూడా కాదు.

గత పాఠంలో పలు క్రైస్తవ సిద్ధాంతముల మీద మనము కలిగియున్న నిశ్చయత స్థాయిల మధ్య వ్యత్యాసమును చూపిన విషయం మీకు గుర్తు ఉండియుంటుంది. అక్కడ మనము "నిశ్చయత కిరీటాకృతి" అనే రూపకమును ఉపయోగించాము. మన నిశ్చయత కిరీటాకృతి యొక్క దిగువ భాగములో, మనము వదులుగా పట్టుకొను కొన్ని నమ్మకములు ఉన్నాయి ఎందుకంటే వాటిని గూర్చి మన నిశ్చయత స్థాయిలు చాలా తక్కువగా ఉంటాయి. పై భాగములో, మనము గట్టిగ పట్టుకొను కొన్ని మూల నమ్మకములు ఉంటాయి; వాటిని విడిచిపెట్టుట అంటే క్రైస్తవ విశ్వాసమును విడిచిపెట్టుటతో సమానము. మరియు ఈ రెండు తీవ్రతలకు మధ్య మనము పలు స్థాయిల నిశ్చయతతో నమ్మి మిగిలినవన్ని ఉంటాయి.

అనేక విధాలుగా, లేఖనము యొక్క స్పష్టతను గూర్చి కూడా ఇదే విధముగా ఆలోచన చేయుట ఉపయోగకరముగా ఉంటుంది. మొదటి స్థానంలో, బైబిలు బోధనలోని అనేక విషయములు, రక్షణ

పొందుటకు కావలసిన వాటి యొక్క జ్ఞానముతో సహా, అర్థము చేసుకొనుటకు చాలా తక్కువ పాండిత్యము అవసరమైయుంటుంది లేక అసలు అవసరముండదు. వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ చెబుతున్నట్టు "విద్యావంతులు" మరియు "విద్యలేనివారు" ఒకే విధముగా ఈ విషయములను అర్థము చేసుకోగలరు. మిగతా బైబిలు సమాచారము కూడా ఈ విభాగమునకు చెందియుంటుంది. వాస్తవానికి, బైబిలులోని ఎక్కువ శాతం అర్థము చేసుకొనుటకు చాల సులువైనదిగా ఉంటుంది.

ఉదాహరణకు, దేవుడు లోకమును సృజించాడని, లేక అబ్రాహాము, మోషే, మరియు దావీదు పేర్లుగల పురుషులు ఉన్నారని, లేక ఇశ్రాయేలు మొదట ఐగుప్తునకు తరువాత చెరలోకి వెళ్ళెనని చూచుట అంత కష్టమేమి కాదు. యేసు నజరేతులో పెరిగాడని మరియు అపొస్తలులు ఉండిరని క్రొత్త నిబంధన విశదముగా బోధిస్తుంది. లేఖనము యొక్క ఇలాంటి మరియు ఇతర లక్షణములు ఎంత స్పష్టముగా ఉన్నాయంటే వాటిని తెలుసుకొనుటకు ఒకరు వేదాంత లేక అధ్యయన నైపుణ్యత కలిగియుండవలసిన అవసరము లేదు.

రెండవ స్థానములో, పురాతన చరిత్ర, లేక వాక్య విశ్లేషణ, లేక బైబిలు భాషలు, అనువాద పద్ధతులు, మరియు వేదాంతశాస్త్రము వంటి విషయములను చదువు విద్యార్థులు మాత్రమే లేఖనములోని కొన్ని భాగములను అర్థము చేసుకోగలరు. పౌలు యొక్క రాకడశాస్త్రము, లేక ఆదికాండము యొక్క చారిత్రిక ఉద్దేశము వంటి అంశములను వీటిలో కొన్నింటిగా మనము పరిగణించవచ్చు. లేఖనము యొక్క ఈ అంశములు మరియు ఇతర అంశములకు పాండిత్యము అవసరమైయున్నది. కాని తగినంత అధ్యయన కృషితో, ఆరంభములో అస్పష్టమైనవనిపించు అనేక విషయములు తరువాత మనకు స్పష్టమవుతాయి.

చివరిగా, మనము ఎంత కృషి చేసినా లేఖనములోని కొన్ని భాగములు అస్పష్టముగానే మిగిలిపోతాయి. ఈ లేఖన కోణముల యొక్క స్పష్టమైన ఉదాహరణలు సమూయేలు, రాజులు మరియు దినవృత్తాంతములు లేక క్రొత్త నిబంధన సువార్తలలో ఉన్న సమాంతర లేఖన భాగముల మధ్య సంధిని చేయుటకు ప్రయత్నించునప్పుడు తలెత్తుతాయి. ఈ విభాగములలో గొప్ప ప్రగతిని సాధించినప్పటికీ, చాలా సమస్యలు ఇప్పటికి కూడా పరిష్కారము లేకుండా ఉన్నాయి.

కాబట్టి, మనము లేఖనములను ధ్యానించుచుండగా, బైబిలులోని కొన్ని భాగములు ఇతర భాగముల కంటే స్పష్టమైనవని మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఈ సత్యమును ఎదుర్కొన్నప్పుడు మాత్రమే లేఖనము యొక్క అధికారమును మనము బాధ్యతాయుతముగా ఉపయోగించగలము. ప్రయోగాత్మక స్థాయిలో, లేఖనములోని ప్రతి భాగము నిస్సందేహముగా అధికారికమైనదైనప్పటికీ, లేఖనములోని పలు భాగముల యొక్క స్పష్టత ఆధారంగా వాటి యొక్క అధికారిక మార్గదర్శకమును పలు స్థాయిలలో అర్థము చేసుకొని ఉపయోగించగలుగుతాము. కాబట్టి నేటి దినములలో పునరుద్ధరణ సంప్రదాయమునకు ప్రాతినిధ్యము వహించుట కొరకు, లేఖనము యొక్క స్పష్టతను గూర్చి సమకాలీన తీవ్రతలను మనము నివారించాలి మరియు స్పష్టత అనేది స్థాయి మీద ఆధారపడుతుందని ఉద్ఘాటించాలి.

బైబిలు అధికారమును గూర్చి ఈ దృష్టికోణాలను మనస్సులో ఉంచుకొని, సమకాలీన పునరుద్ధరణ వేదాంతశాస్త్రములో సంఘ అధికారము వైపు ఇప్పుడు మన దృష్టిని మళ్లించాలి.

## సంఘము యొక్క అధికారము

మరలా రెండు దిశలో మనము దృష్టి పెడదాము: మొదటిగా, మునుపటి కాలపు సంఘ అధికారములను సమకాలీన పునరుద్ధరణ వేదాంతశాస్తవేత్తలు ఎలా చూడాలో చూద్దాము; మరియు రెండవదిగా, నేటి సంఘ అధికారములను సమకాలీన పునరుద్ధరణ వేదాంతశాస్తవేత్తలు ఎలా చూడాలో చూద్దాము. మొదట మునుపటి కాలమును గూర్చి చూద్దాము.

### మునుపటి అధికారములు

మనము ముందు చూసినట్లు, పరిశుద్ధాత్మ ఆదిమ సంఘమునకు గత కాలములో అనేక సత్యములను బోధించాడని ఆదిమ ప్రొటెస్టెంట్లు గ్రహించారు. వాటిని తాత్కాలిక తీర్పులుగా అంగీకరించుట ద్వారా పితరుల యొక్క బోధనలకు, విశ్వాస ప్రమాణములకు మరియు సంఘము యొక్క స్థిరమైన సంప్రదాయములకు సరియైన గౌరవము మరియు విధేయతను చూపుటకు వారు ప్రయత్నించారు. అయినను, సంఘము యొక్క మునుపటి బోధనల మీద లేఖనము యొక్క ఔన్నత్యమును బలముగా ఉద్ఘాటించుట ద్వారా ఆదిమ ప్రొటెస్టెంట్లు ఈ ఆచారమును సమతుల్యం చేశారు. వారు గతము మీద ఆధారపడిరిగాని, సంఘము యొక్క బోధనలన్నిటిని లేఖన ఆధారముగా విశ్లేషించుటకు కూడా ప్రయత్నించారు.

దురదృష్టవశాత్తు, ఆదిమ ప్రొటెస్టెంట్ నమ్మిక యొక్క రెండు వైపులను గట్టిగా పట్టుకొనుట నేటి పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలకు కష్టమవుతుంది. మనము చూడబోవుచున్న మూడు దిశలను ఒకసారి గమనించుట సహాయకరంగా ఉంటుంది: సాంప్రదాయవాదము ఒక వైపు, బైబిలువాదము మరొక వైపు, మరియు ఈ రెండు తీవ్రతల మధ్య పునరుద్ధరణ ఆచారమైన సెంపర్ రెఫోర్మండ.

ఒక వైపు, సమకాలీన పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలు తరచుగా "సాంప్రదాయవాదము"ను ఉచ్చులో పడిపోతారు. సాంప్రదాయవాదము, అనగా వారు మధ్యకాలిక రోమన్ కాథలిక్ సాంప్రదాయవాదము యొక్క ఆచారములకు ఆకర్షితులవుతారు. ఇప్పుడు పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలు లేఖనము యొక్క అధికారమును ఉద్ఘాటించారు మరియు కాథలిక్ వాదము యొక్క సాంప్రదాయములను తిరస్కరించారు. కాని చాల సార్లు, పునరుద్ధరణ సాంప్రదాయవాదులు పునరుద్ధరణ విశ్వాసము యొక్క మునుపటి వ్యక్తీకరణములను ఎంతగా హత్తుకుంటారంటే, ప్రయోగాత్మక స్థాయిలో వారు గతమును సరిగా విశ్లేషించుటలో విఫలులవుతారు.

మీరు నేడు పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలను ఎక్కువగా గమనించినట్లయితే, ఈ ధోరణిని మీరు చూసే ఉంటారు. చాలాసార్లు పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలు సైద్ధాంతిక స్థానములను మరియు ఆచారములను ఎంతగా హత్తుకుంటారంటే, సమకాలీన విశ్లేషణ మరియు ఆచారములకు ఈ సంప్రదాయములు నిస్సందేహమైన పునాదులుగా పరిగణించబడతాయి. చాలా తరచుగా, ఈ సువర్తనగల పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలు వేదాంతశాస్త్ర ప్రశ్నలకు సులువుగా ఇలా అడుగుతూ జవాబిస్తారు, "బైబిలు ఏమి చెబుతుంది?" అని అడుగుటకు బదులుగా "పునరుద్ధరణ ఒప్పుకోలులు ఏమి చెబుతున్నాయి?" అని అడుగుతారు.

మరొక వైపు, ఆధునిక పునరుద్ధరణ వేదాంతవేత్తలు మరొక కోణములోని తీవ్రతను హత్తుకొని మునుపటి కాలపు సంఘ అధికారముతో వ్యవహరిస్తారు. జ్ఞానవాద ఆధునికవాదము యొక్క క్రైస్తవ

వెర్షన్ గా, వారు "బైబిలువాధము" అని పిలువబడు దానిలో పడిపోతారు. మునుపటి ప్రొటెస్టెంట్ సంప్రదాయము యొక్క సహాయము లేకుండా ప్రతి ఒక్కరు ప్రతి వేదాంతశాస్త్ర సమస్యను బైబిలులో నిర్ణయించుకోవాలనట్లు ఈ వేదాంతవేత్తలు వ్యవహరిస్తారు.

మరలా మరలా, సంఘము యొక్క పునరుద్ధరణ శాఖకు చెందిన వేదాంతవేత్తలు ఈ విధముగా స్పందిస్తూ పునరుద్ధరణ సాంప్రదాయవాదమునకు స్పందిస్తారు, "సంఘము ఏమి చెప్పిందో నాకు అనవసరం. బైబిలు ఏమి చెబుతుందో అదే నాకు కావాలి." ఇట్టి విధానము మన అంతిమ అధికారముగా లేఖనములకు లోబడియుండుటను మించినదిగా ఉన్నది. దేవుని ఆత్మ సంఘమునకిచ్చిన జ్ఞానమును ఇది తిరస్కరిస్తుంది, మరియు కేవలం ఇప్పుడు పనిలో ఉన్న వ్యక్తులకు లేక గుంపులకు మత్రమే అది వేదాంతశాస్త్ర తీర్పును ఇస్తుంది.

నేడు పునరుద్ధరణ ఆత్మలో కొనసాగుటకు, మనము సెంపర్ రెఫోర్మండ యొక్క నియమమును పునరుద్ఘాటించాలి. పునరుద్ధరణ సాంప్రదాయము యొక్క ప్రాముఖ్యతను నిర్లక్ష్యము చేయకుండా లేఖనము యొక్క ఔన్నత్యమును ఉద్ఘాటించుటకు మనము పాటుపడాలి.

ఒక వైపు, ఆదిమ సంఘ పితరులు మరియు సభలను మాత్రమేగాక, మన సొంత పునరుద్ధరణ ఒప్పుకోలులను మరియు పునరుద్ధరణ సాంప్రదాయములను తాత్కాలిక తీర్పులుగా పరిగణించాలని సెంపర్ రెఫోర్మండ నేడు కోరుతుంది. మనకు ది వెస్ట్మినిస్టర్ కన్ఫెషన్ అఫ్ ఫెయిత్, ది వెస్ట్మినిస్టర్ షార్టర్ అండ్ లార్జర్ కేటకిజంలు, ది హెయిడెల్బెర్గ్ కేటకిజం, ది బెల్జిక్ కన్ఫెషన్, ది కెనన్స్ ఆఫ్ డార్ట్ ఉన్నాయి. ఈ ప్రతులతో పాటుగా మునుపటి కాలములోని నాయకులు మరియు వేదాంతశాస్త్రవేత్తలు వ్రాసిన తక్కువ ప్రాముఖ్యమైన రచనలు అనేకమున్నాయి. కాని మరొక వైపు, మునుపటి కాలము యొక్క ఈ అధికారములన్నియు ఎల్లప్పుడు లేఖనము యొక్క నిస్సందేహమైన బోధనలకు లోబడియుండాలి. నేడు పునరుద్ధరణను వ్యాపింపజేయుటకు, లేఖనము యొక్క అధికారము క్రింద మునుపటి సంఘ అధికారములకు ఎలాంటి విలువను ఇవ్వాలో మనము నేర్చుకోవాలి.

నేటి పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలు గతముతో ఎలా అనుబంధపరచుకోవాలో చూశాము కాబట్టి, ఇప్పుడు మనము అంతే ప్రాముఖ్యమైన మరొక అంశమును చూద్దాము: పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలు సమకాలీన సంఘ అధికారములను ఎలా విశ్లేషించాలి. మన రోజులలో అభివృద్ధి చెందుతున్న వేదాంతశాస్త్ర నియమముల యొక్క అధికారమును మనము ఎలా అర్థము చేసుకోవాలి?

## సమకాలీన ప్రొటెస్టెంట్ అధికారములు

సంఘములో సరిగా నియుక్తి చేయబడిన నాయకులు అభివృద్ధి చేసిన వేదాంతశాస్త్ర విలువను ఆదిమ ప్రొటెస్టెంట్లు ఉద్ఘాటించారుగాని, లేఖనము యొక్క బోధనకు పైగా సంఘములోని సమకాలీన అధికారములను హెచ్చించకుండా జాగ్రత్తపడ్డారని మనము ముందే చూశాము. దురదృష్టవశాత్తు, మరొక సారి, సమకాలీన పునరుద్ధరణ వేదాంతవేత్తలు ఈ ఆదిమ ప్రొటెస్టెంట్ దృక్పథములను అనుసరించుటను కష్టముగా భావిస్తారు. వారి దినములలో జీవించుచున్న పునరుద్ధరణ వేదాంతశాస్త్రవేత్తలను అర్థము చేసుకొను విధానములలో వారు తీవ్రతల వైపుకు మొగ్గుచూపునట్లు ఉంటారు.

ఒక వైపు, నేటి సిద్ధాంత సూత్రీకరణములను గూర్చి పునరుద్ధరణ వేదాంతవేత్తలు సందిగ్ధులుగా ఉన్నట్లు అనిపిస్తారు. మరొక వైపు, మన దినములలో సిద్ధాంత సూత్రీకరణముల విషయములో

పిడివాదమును హత్తుకొనువారిగా ఉంటారు. కాని నిజమైన పునరుద్ధరణ వేదాంతశాస్త్రము యొక్క మార్గము "సమకాలీన సిద్ధాంత సూత్రీకరణములలో నమ్మకస్తులుగా ఉండుటకు" ప్రయత్నించుట.

సమకాలీన పునరుద్ధరణ వేదాంతశాస్త్రమును గూర్చి బహుగా సందిగ్ధులుగా లేక పిడివాదులుగా ఉండుట కంటే, ఈ దృష్టికోణము "నమ్మకమైన సూత్రీకరణములను" సృష్టించుటకు ఆశపడుతుంది. మన అభిప్రాయమును అర్థము చేసుకొనుటకు వేదాంతశాస్త్ర కథనముల యొక్క సత్యమును మనము ఎలా భావించుచున్నామో పరీక్షించుట ఉపయోగకరముగా ఉంటుంది.

నేడు మనము ఎదుర్కొను తీవ్రమైన సంశయవాదము మరియు పిడివాదము ఉనికిలో ఉండుటకు కారణము సైద్ధాంతిక కథనములను సులువైన ద్వైదేహిక విధానములలో తరచుగా విశ్లేషించుట కావచ్చు. సాంప్రదాయక సంక్షేప తార్కిక సత్యముల పట్టిక వలెనె, సైద్ధాంతిక కథనములు కూడా చాలా సార్లు తప్పు లేక ఒప్పు అను సులువైన మార్గములో ఆలోచించబడతాయి. కాని వాస్తవానికి, ఇట్టి ద్వైదేహిక సంక్షేప పద్ధతి నుండి తెగతెంపులు చేసుకొనుట సహాయకరముగా ఉంటుంది. సైద్ధాంతిక కథనముల యొక్క సత్య విలువలను గూర్చి సమధర్మ విధానములలో, సత్యము మరియు అసత్యము అను వర్ణమాలలో సాధ్యతల శ్రేణిగా, ఆలోచన చేయుట సహాయకరముగా ఉంటుంది, వేదాంతశాస్త్ర కథనములన్నియు అవి ఎంత దగ్గరగా లేఖనము యొక్క సర్వజ్ఞమైన బోధను ప్రతిబింబిస్తాయో అను దాని ఆధారంగా వీలైనంత వరకు సత్యము లేక అసత్యముగా ఉంటాయి.

ఈ వర్ణమాలలో ఒకవైపు, కొన్ని వేదాంతశాస్త్ర స్థానములు మనము మంచి మనస్సాక్షితో సత్యము అని పిలచు విధముగా బైబిలు యొక్క బోధను సరిగా వివరిస్తాయని మనము గమనిస్తాము. ఇప్పుడు, ఈ కథనములు సంపూర్ణమైనవి కాదు, కాని వాస్తవానికి అవి యోగ్యమైనవి కావు అని బయలుపరచు విధముగా కొన్ని అర్హతలు తలెత్తితే తప్ప అవి సత్యములని పరిగణింపబడుటకు దగ్గరగా ఉన్నాయి. వర్ణమాల యొక్క మరొక వైపు, అవి యోగ్యమైనవని బయలుపరచు విధముగా కొన్ని అర్హతలు కనిపిస్తే తప్ప మనము తప్పు అని పరిగణించునంతగా లేఖన బోధకు దూరముగా ఉన్న ఇతర వేదాంతశాస్త్ర స్థానములు ఉన్నాయి.

ఉదాహరణకు, "దేవుడు అన్నిటిపై సార్వభౌమునిగా ఉన్నాడు" అనే కథనమును తీసుకోండి. ఇప్పుడు, ఈ కథనము బైబిలు బోధకు చాలా దగ్గరగా ఉంది కాబట్టి ఇది సత్యమని చెప్పుటకు మనకు పెద్దగా సమస్య అనిపించదు. దేవుడు సృష్టి యావత్తు మీద సార్వభౌమునిగా ఉన్నాడని బైబిలు బోధిస్తుంది. కాని, ఈ కథనమును మరింత మెరుగుపరచవచ్చు కాబట్టి, కొన్ని విధాలుగా ఇది అసంపూర్ణమైనదే. ఉదాహరణకు, బైబిలు విశ్వాసమును మనము క్రీస్తు దైవత్వమును తిరస్కరించు వాదము లేక అదృష్టవాదము నుండి ప్రత్యేకపరచవలసి వచ్చినప్పుడు, ఈ కథనము వాస్తవానికి తప్పుడు అభిప్రాయమును ఇస్తుంది. దేవుడు చారిత్రిక సంఘటనలలో కూడా పాలుపంచుకుంటాడు అనే దైవకృత సత్యమును మనము తెలియజేయకపోతే, ఇది వాస్తవానికి తప్పు దోవ పట్టించవచ్చు కూడా.

అదే విధముగా, "యేసు దేవుడు" అనే కథనము లేఖనములకు దగ్గరగా ఉన్నది మరియు ఎక్కువ సందర్భాలలో ఇది సత్యముగా పరిగణించబడుతుంది. ఇది పూర్తిగా బైబిలు బోధనకు ప్రాతినిథ్యం వహిస్తుందని మనము గుర్తించవచ్చు. కాని కొన్ని సందర్భాలలో, ముఖ్యముగా క్రైస్తవ అబద్ధ తెగలను ఎదుర్కొను సందర్భాలలో, ఈ కథనము వాస్తవానికి సత్యమును అస్పష్టపరుస్తుందని మనము గుర్తించవచ్చు; అది తప్పు దోవ పట్టించవచ్చు. క్రీస్తు పూర్తిగా మానవుడని కూడా బైబిలు బోధిస్తుంది. మరియు, కొన్ని సందర్భాలలో, అది సత్యమును పూర్తిగా వెల్లడిచేస్తుంది అని సంతృప్తి చెందుటకు

"యేసు దేవుడు" అనే కథనములో క్రీస్తు యొక్క మానవత్వమును కూడా జోడించి కథనమును మనము సంపూర్ణము చేయాలి.

చివరికి, సమకాలీన వేదాంతశాస్త్ర సూత్రీకరణములను గూర్చి మనము ఈ విషయములను చెప్పగలము. కొన్ని వేదాంత కథనములు సత్యములుగా పరిగణించబడుటకు లేఖనములకు దగ్గరగా ఉన్నట్లు గుర్తించబడతాయి. మరికొన్ని అసత్యములుగా గుర్తించబడుటకు లేఖనమునకు దూరముగా ఉన్నాయి. అన్ని వేదాంతశాస్త్ర సూత్రీకరణములలో ఒక విషయం మాత్రం నిజం: అవన్నీ కూడా మెరుగు చెందగలవు. ఆదిమ పునరుద్ధరణ నానుడి కంటే ఎక్కువ ఏమి లేదు: సెంపర్ రెఫోర్మండ, "ఎల్లప్పుడు పునరుద్ధరణ చెందుట." అంతిమ వేదాంతశాస్త్ర సూత్రీకరణము అంటే ఊహ లేమి తప్ప ఏమి కాదు.

నమ్మకమైన వేదాంతశాస్త్ర సూత్రీకరణములను అందించుట సమకాలీన పునరుద్ధరణ వేదాంతశాస్త్రము యొక్క లక్ష్యము అని చెప్పినప్పుడు మన ఉద్దేశము ఇదే. ఒక వైపు సమకాలీన సంఘు వేదాంతశాస్త్రమును గూర్చి మనము సంశయములో లేము; నేడు సంఘము చెబుతున్న వాటి పట్ల అధికారమును లేక సమర్పించుకోవలసిన అవసరతను మనము తిరస్కరించుట లేదు. మరొక వైపు, మనము పూర్తిగా సైద్ధాంతికముగా కూడా లేము; సమకాలీన సూత్రీకరణములు సంపూర్ణమైనవని మేము చెప్పము. బదులుగా, నమ్మకమైన సైద్ధాంతిక సూత్రీకరణములను అభివృద్ధి చేయుటకు దేవుడు మాకిచ్చిన నిధులను — లేఖన వ్యాఖ్యానము, సమాజములో పాలుపంపులు, మరియు క్రైస్తవ జీవనము — వినయముతోను బాధ్యతాయుతముగాను ఉపయోగిస్తాము.

వీలైనంత వరకు మా బోధనలను లేఖన బోధనలకు అనుకూలపరుస్తాము. మా సిద్ధాంతములు లేఖనములకు ఎంత దగ్గరగా ఉంటె, అవి అంత అధికారము కలిగియుంటాయి. అవి లేఖనములకు ఎంత దూరముగా ఉంటె అంత తక్కువ అధికారమును కలిగియుంటాయి. కాని అన్ని సందర్భాలలో, సంఘము యొక్క వేదాంతశాస్త్రము లేఖనములకు లోబడియుండవలెను. నమ్మకమైన వేదాంతశాస్త్ర సూత్రీకరణములను ఉత్పత్తి చేయుట మా లక్ష్యము.

## ముగింపు

ఈ పాఠంలో మనము బైబిలు మరియు సంఘ అధికారమునకు మధ్యగల అనుబంధమును చూశాము. మధ్యకాలిక యుగములో అభివృద్ధి చెందిన పలు దృక్పథాలను మనము చూశాము. ఈ అభిప్రాయములను ఆదిమ పునరుద్ధరణ ఎలా సరిచేసినదో కూడా చూశాము. మరియు చివరిగా, పునరుద్ధరణ యొక్క దృక్పథములను నేటి బైబిలు మరియు సంఘ అధికారములకు ఎలా అన్వయించాలో మనము చూశాము.

క్రైస్తవ వేదాంతశాస్త్రమును నిర్మించునప్పుడు బైబిలు మరియు సంఘ అధికారమును జాగ్రత్తగా విశ్లేషించాలి. ఈ పాఠంలో మనము నేర్చుకున్న నియమాలను దృష్టిలో ఉంచుకుంటే, గతములో సంఘ వేదాంతశాస్త్రమునకు తెగులుగా మారిన అనేక సమస్యలను మరియు నేడు కూడా మనము ఎదుర్కొను అనేక సమస్యలను నివారించగలుగుతాము. సంఘమునకు ఉపయోగపడు మరియు దేవునికి మహిమను తెచ్చు వేదాంతశాస్త్రమును మనము నిర్మించగలుగుతాము.